# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# ప్రభాతవార్త


గురువారం 02, జనవరి 2025 | 16 పేజీలు




## కేటీఆర్ టెక్స్టైల్స్‌ను ప్రారంభించిన మంత్రి తుమ్మల

16వ పేజీలో...

# ఏ రైతుకీ.. నష్టం జరగదు



- రెవెన్యూ మంత్రి సందర్శనలు సాధారణ ప్రక్రియ
- దమ్మపేట తహశీల్దార్ కార్యాలయ పర్యవేక్షణ అందులో భాగమే
- ధరణి లోపాలు భూమాతలో ఉండవు
- ప్రతీ కమతానికీ చట్టబద్ధత దక్కుతుంది
- ఎవ్వరూ ఆందోళన పడవద్దు
- పూసుకుంటలో అర్హులందరికీ రెవెన్యూ రికార్డులు ఇప్పిస్తాం
- జాతీయ రహదారిపై పోలీస్ బారికేడ్స్ పెట్టాలి

అశ్వారావుపేట-ప్రభాతవార్త

రాష్ట్రంలో త్వరలో అమలులోకి రాబోతున్న "భూమాత" ని మరింత పటిష్ఠంగా ముందుకు తీసుకెళ్ళేందుకు క్షేత్రస్థాయి పరిస్థితుల అధ్యయనంలో భాగమే "రెవెన్యూ మంత్రి దమ్మపేట తహశీల్దార్ కార్యాలయ సందర్శన" అని అశ్వారావుపేట ఎంఎల్ఏ జారె.ఆదినారాయణ అన్నారు. బుధవారం నాడు ఆయన గండుగులపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రభాతవార్తతో ప్రత్యేకంగా మాట్లాడుతూ., ఈ నేపథ్యం అనేక ఊహాగానాలకు దారితీసిందని, అందువల్ల రైతులెవ్వరూ ఎలాంటి పుకార్లూ నమ్మరాదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో షెడ్యూల్ లేదా నాన్‌షెడ్యూల్ ప్రాంతాల్లోని కమతందారులెవరైనా నిశ్చింతగా ఉండవచ్చని భరోసా ఇచ్చారు. అసలిందులో రెండవ ఆలోచన పెట్టుకోవాల్సిన అగత్యం ఉండదని జారె వివరించారు. భూమాత ని సమగ్రంగా తీర్చిదిద్దుతున్నారని, ఇప్పటిదాకా కొనసాగిన ధరణి మాడ్యూల్ సంపూర్ణంగా సంస్కరింపబడుతుందన్నారు. పాత యాప్‌లోని లోపాలన్నింటినీ సర్కార్ క్షేత్రస్థాయినుంచి అధ్యయనం చేసి, పూర్తి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నాక మాత్రమే భూమాతని ప్రజల ముందుకు తీసుకువెళుతుందని ఆదినారాయణ పునరుద్ఘాటించారు. భూక్రయ విక్రయాల దరిమిలా రెవెన్యూ

2వ పేజీలో...





- -మంత్ర ముగ్ధులను చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు
- -నేడు వరాహావతారంలో స్వామి వారి దర్శనం

# కూర్మావతారంలో దర్శనమిచ్చిన.. భద్రాద్రి రామయ్య



8వ పేజీలో...



# ఇంటి పన్ను బకాయిలు చెల్లిస్తేనే.. ఫొటోలు దించుతాం



- ఇందిరమ్మ సర్వేకు ఇంటి పన్నుల లింకు
- -జబర్దస్తీగా బిల్లుల వసూళ్ళు
- -ఉసూరుమంటున్న బాధిత ప్రజానీకం

కొత్తగూడెం, ప్రభాతవార్త :

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఇందిరమ్మ ఇంటింటి సర్వేకు బకాయి బిల్లుల ఇంటిపన్నుల లింక్ పెడుతున్నారు. ప్రభుత్వం ఒకవైపు గుడిసెలేని గ్రామాలుగా తీర్చిదిద్దడంతో పాటు నిలువ నీడ లేని నిరుపేదలను హక్కున చేర్చుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల స్కీమ్‌ల అమలులో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు పెద్దపీట

2వ పేజీలో...

## భక్తుల విడిది నివాస గృహాల పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

- -6వ తేదీలోపు ఏర్పాట్లు పూర్తి అవ్వాలి
- -9వ తేదీన అధికారులు భక్తులకు తెలిసేలా కార్యక్రమాలు రూపొందించాలి : కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, ఐటిడిఏ పీవో బీ.రాహుల్



4వ పేజీలో...

## ఏ రైతుకీ నష్టం జరగదు

### (మొదటి పేజీ తరువాయి..)

మ్యుటేషన్లు నమోదు చేయాల్సిన సందర్భాల్లో తలెత్తే సమస్త న్యాయపరసంకటాల అంశంలో సయితం ఈ భూమాతలో సగటు రైతుకు చక్కని పరిష్కారం దొరుకుతుందన్నారు. అన్నికోణాల్లో అధ్యయనం చేస్తున్నందునే అమలులో కాస్త ఆలస్యమవుతున్నదని, ఒకసారి అందుబాటులోకి వచ్చాక ఇక ఎలాంటి సాంకేతిక సమస్యలూ ఇందులో ఉండవన్నారు. రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థలోనే ఇది విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతుందని ఎంఎల్ఏ పేర్కొన్నారు. పూసుకుంట-కట్కూరు తదితర కొన్ని మారుమూల గిరిజన గ్రామాల్లో అర్హులైన గిరిజన రైతులకు దశాబ్దాల తరబడి రెవెన్యూ రికార్డులు లేక అవస్థలు పడుతున్నారనే విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. ఇలా ఎందుకు జరిగిందో తక్షణం తాను విచారణ జరిపిస్తానని, లోపం ఎక్కడుందో ఎందుకుందో తెలుసుకున్నాక, బాధితులందరికీ న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ళ ప్రస్తావన తెస్తూ అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రాధాన్యతా ప్రాతిపదికన మంజూరు ఇస్తారని, సర్వే ప్రక్రియ తుదిదశకు చేరుకున్నదని వివరించారు. నియోజకవర్గంలోని అశ్వారావుపేట-దమ్మపేట వంటి ప్రధాన పట్టణాలతో బాటుగా తత్తిమా గ్రామ పంచాయతీలన్నింటిలోనూ పారిశుధ్యానికి పెద్దపీట వేస్తున్నామని, ప్రతీ పల్లె శుభ్రంగా ఉండాలన్నారు. అదేవిధంగా వార్డుల్లో పేరుకుపోయిన సాధారణ సమస్యలేవున్నా.. తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అశ్వారావుపేట పట్టణ సుందరీకరణ పనులు వేగంగా పూర్తవుతాయని, మంజూరు దశలో చోటుచేసుకున్న అనేక లోటుపాట్ల కారణంగా విద్యుత్ లైన్ల మార్పిడి ప్రక్రియలో జాప్యం జరుగుతున్నదని నొచ్చుకున్నారు. అయినా ఈవిషయంలో మొక్కవోని దీక్షతో త్వరలోనే ఫైళ్ళు క్లియర్ అయి చేతికొచ్చేలా యత్నిస్తున్నట్లు ఆయన వివరించారు.

#### జాయతీ రహదారిపై పోలీస్ బారికేడ్లు

ఖమ్మం-రాజమండ్రి జాతీయ రహదారిపై అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల నుంచి సబ్‌స్టేషన్ దాకా విపరీతమైన ట్రాఫిక్ దృష్ట్యా బారికేడ్లు పెట్టి వేగనియంత్రణ చేయాల్సిన డిమాండ్ విపరీతంగా పెరుగుతున్న విషయాన్ని ప్రభాతవార్త ఎంఎల్ఏ దృష్టికి మరో సారి తెచ్చినప్పుడు ఆయన సానుకూలంగా స్పందించారు. తక్షణం మరోమారు దీనిపై పోలీస్‌వారికి ఆదేశాలిస్తానన్నారు. వ్యవసాయ కళాశాల-బిఈడి-ప్రభుత్వ కళాశాలతో పాటు ఇటు తహశీల్దార్ ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయాలు ఉన్నాయని, నిత్యం వందలమంది ఈ కార్యాలయాలు లేదా కాలనీల్లోనుంచి నేరుగా జాతీయ రహదారిపై అప్రోచ్ అవుతున్నప్పుడు భారీ వాహనాల ప్రమాదం పొంచి ఉన్నదని ఆయనకు మరోమారు చెప్పడం జరిగింది.

#### గ్రామాల వారిగా సమస్యల సమీక్ష

ఈ కొత్తసంవత్సరం లో గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అక్కడి మౌలిక సదుపాయాల కల్పనతో పాటుగా వ్యక్తిగత అవసరాలపైనా సమీక్ష చేసే ఆలోచన ఉన్నదన్నారు. దీనివల్ల ప్రతీ కుటుంబంతో ప్రభుత్వం మమేకం అయ్యే అవకాశం తమకు చిక్కుతుందన్నారు. ఐతే దీన్ని ఎలా ముందుకు తీసుకువెళ్ళాలనే దానిపై సంబంధిత సీనియర్ల అభిప్రాయాలు సలహాలు తీసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

#### పెదవాగు పునరుద్ధరణ అనివార్యం

వేలాది కుటుంబాలకు అన్నంపెట్టే పెదవాగు ప్రాజెక్ట్ పునరుద్ధరణ ఇప్పుడు మనందరిముందున్న తక్షణ కర్తవ్యమన్నారు. పెద్దఎత్తున నిధుల అవసరతతోపాటు, ఆంధ్రా ప్రభుత్వ "మ్యాచింగ్ గ్రాంట్" మెలిక వల్ల ఈ విషయంలో కాస్త ఒడిదుడుకులు సహజంగా వస్తాయని, ఇదే అంశంమీద తాను అసెంబ్లీలోనూ మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. ఎట్టిపరిస్థితుల్లో దీన్ని ఛాలెంజ్‌గా తీసుకుని తిరిగి ఈ అన్నంగిన్నెని నిలబెట్టితీరతామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలందించారు.

## దెబ్బతింటున్న రహదారులు

*నడిగూడెం, జనవరి 1, ప్రభాతవార్త*

వ్యవసాయ పనులు ప్రారంభం కాగానే రహదారులపై రద్దీ పెరుగుతుంది. ప్రస్తుతం యాసంగి వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మరో పది రోజుల్లో నాట్లు వేసే ప్రక్రియ పూర్తి కానుంది. రహదారులపై ట్రాక్టర్లకు వీల్స్ పెట్టుకుని వెళుతుండడంతో గీతలు పడి రహదారులు దెబ్బ తింటున్నాయి. లక్షల రూపాయలు వెచ్చించి బీటీ రహదారులను నిర్మించి నప్పటికీ అనతి కాలంలోనే దెబ్బతింటున్నాయి. దీంతో ప్రభుత్వ లక్ష్యం దెబ్బతింటుంది. దెబ్బతిన్న రహదారుల మరమ్మతులకు ప్రతిసారి నిధులు మంజూరు చేయాలంటే ఇబ్బందిగా మారింది. ఏళ్ల తరబడి తిరిగి దెబ్బతిన్న రహ దారులు మరమ్మతులకు నోచుకోక ప్రజలు ఇబ్బందులకు గురవు తున్నారు. ట్రాక్టర్లకు వీల్స్ ఏర్పాటు చేసుకొని రహదారులపై ప్రయాణిస్తున్న వారి విషయంలో అధికారులు నిఘా ఉంచి చర్యలు తీసుకోకపోతే రహదారులు పూర్తిస్థాయిలో దెబ్బతినే ప్రమాదం ఉంది. మండలంలోని రామాపురం, సిరిపురం, కాగిత రామచంద్రపురం, బృందావనపురం, వేణుగోపాలపురం, రత్నవరం తదితర గ్రామాలకు రహదారులకు ఇరువైపులా వ్యవసాయ భూములు ఉన్నాయి. నిత్యం ఎంతో మంది రైతులు ఈ రహదారుల గుండా ప్రయాణిస్తుంటారు. ట్రాక్టర్లకు వీల్స్ ఏర్పాటు చేసుకొని రోడ్లపై ప్రయాణించకుండా జాగ్రత్తలు తీసుకుంటే పదికాలాలపాటు రహదారులు దెబ్బతినకుండా ఉంటాయి. ఈ విషయంలో అధికారులు రైతులను చైతన్యపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలు అభిప్రాయపడుతున్నారు.

## నూతన సంవత్సరంలోనైనా.. రహదారి నిర్మాణం జరిగేనా

*నడిగూడెం, జనవరి 1, ప్రభాతవార్త*

మండలంలోని నారాయణపురం క్రాస్ రోడ్డు నుండి గ్రామ వెలుపల వరకు కిలోమీటర్ దూరం రహదారి అధ్వానంగా తయారైంది. గుంతలు పడి కంకర తేలి పాదా చారులు సైతం నడిచి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. గత ఆరేడు సంవత్సరాలుగా బీటీ రోడ్డు నిర్మాణము జరగడం లేదు. నారాయణపురం గ్రామ వెలుపల నుండి సిరిపురం మీదుగా వల్లాపురం వరకు బిటి రోడ్డు నిర్మాణము యుద్ధ ప్రాతిపదికపై చేశారు. కిలోమీటర్ రోడ్డు మాత్రం మధ్యలోనే వదిలేయడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. పలు రాజకీయ పక్షాల నాయకులు ఆందోళనలు కూడా చేపట్టారు. అయినప్పటికీ పాలకులు స్పందించలేదు. నిత్యం ఈ రహదారి గుండా మండలంలోని ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రద్దీగా ఉండే రహదారి అధ్వానంగా ఉండడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. నూతన సంవత్సరంలోనైనా రోడ్డు నిర్మాణము జరిపించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఇంటి పన్ను బకాయిలు చెల్లిస్తేనే ఫోటోలు దించుతాం

### (మొదటి పేజీ తరువాయి..)

వేస్తుంది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి బకాయి ఇంటి నల్లపనుల రాబట్టుకోవడానికి ఇందిరమ్మ సర్వేను అడ్డం పెట్టుకుని క్షేత్రస్థాయిలోని అధికారులు జబర్దస్తీగా ముక్కుపిండి బకాయిలను వసూలు చేస్తుండడంతో బాధిత ప్రజానీకం ఉసూరుమంటున్నారు. జిల్లాలో ప్రజాపాలనలో భాగంగా ఇండ్ల నిర్మాణాల కోసం ధరఖాస్తులు చేసుకున్నారు. వీటిపై ఇంటింటి సర్వే నిర్వహించాలని ఇటీవల జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా గ్రామాల్లో సర్వే చేపడుతున్నప్పటికి కొంతమంది అధికారులు క్షేత్రస్థాయిలో భిన్నమైన వాదనను తెరపైకి తీసుకువస్తున్నారు. గ్రామాల్లో పేరుకుపోయిన నల్లా, ఇంటి బకాయిలను వసూలు చేసుకోవడానికి ఇవే చక్కటి అవకాశమని భావించిన గ్రామపంచాయతీలో పనిచేసే అధికారులు గ్రామపంచాయతీ సిబ్బందిచే బకాయి బిల్లులు చెల్లిస్తేనే ఇందిరమ్మ సర్వే చేయడంతో పాటు ఇండ్లు మంజూరు చేసేలా ఫోటోలు దించుతామని గ్రామపంచాయతీ సిబ్బందిని పురమాయిస్తుండడంతో చేతిలో చిల్లిగవ్వలేని నిరుపేదలు గొల్లుమంటున్నారు. వాస్తవంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసే సంక్షేమ ఫలాలు పేదల దరికి చేరేటప్పుడే బకాయిలను లింక్ పెడుతుండడంతో పల్లె ప్రజానీకం పెదవి విరుస్తున్నారు. ఇప్పటికే చేతిలో చిల్లిగవ్వలేని నిరుపేదలు ఇండ్లు మంజూరు అవుతుందని గంపెడాశలతో పొట్టకూటి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళి జీవన పోరాటం సాగిస్తున్న లబ్ధిదారులు ఇందిరమ్మ పథకంలో పక్కా ఇండ్లు నిర్మించుకోవాలని గంపెడాశలతో గ్రామాలకు చేరుకుని సర్వే చేయించుకోవడానికి ఆసక్తి కనపరుస్తున్నా బకాయి ఇంటి, నల్లా బకాయిలు లింకు పెడుతుండడంతో తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికే ధరఖాస్తులు ఒకచోట, జాబితాలు మరొక చోట ఉండడంతో కన్నీళ్ళ పర్యంతం నడుమ కొట్టుమిట్టాడుతున్న లబ్ధిదారులకు చేయూత అందించాల్సిన అధికారులే ఇందిరమ్మ సర్వేలో ఇంటి పన్నుల బకాయిలు లింక్ పెడుతున్నా నోరు మెదపకపోతున్న తీరుపట్ల పల్లె ప్రజానీకం దుమ్మెత్తిపోస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇంటింటి సర్వేకు బకాయి బిల్లులను ముడి పెట్టకుండా ఇందిరమ్మ పథకంలో ఇండ్లు మంజూరు చేయాలని ప్రజాపాలనలో ధరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలు ఇతర గ్రామాల్లో చోటుచేసుకునే అంశాలను సరిచేసి గూడులేని లబ్ధిదారులకు ఏ మేరకు చేయూత అందిస్తారో వేచిచూడాల్సిందే.

## భద్రాద్రి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా చీకటి కార్తీక్



*కొత్తగూడెం, ప్రభాతవార్త*

ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా చీకటి కార్తీక్ గెలుపొందారు. భద్రాద్రి కొత్తగూడెం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు వెన్నుదన్నుగా ఓట్లు వేసి గెలిపించిన యువతకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, శ్రేయోభిలాషులకు, స్నేహితలకు, హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా యువతకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా పరిధిలో ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేందుకు ప్రయత్నిస్తామని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. సామాన్యుడి సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని చీకటి కార్తీక్ తెలిపారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

*మునగాల జనవరి 1 (ప్రభాతవార్త*



మండల పరిధిలోని పలు గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు, ఈ సందర్భంగా చిన్న పెద్ద గడిచిన సంవత్సరానికి వీలుకోలు తెలుపుతూ నూతన సంవత్సర వేడుకలకు స్వాగతం పలుకుతూ సందడి వాతావరణం లో నిర్వహించుకున్నారు. ప్రతి గ్రామంలో యువత కేకులు కట్ చేసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే మహిళలు ఇండ్ల ముందు ప్రత్యేకంగా ముగ్గులు వేసి రంగవల్లులు ప్రదర్శించారు. ఈ ముగ్గులు చూపర్లకు కనువిందు చేశాయి. నూతనసంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బందితో మంగళవారం రాత్రి మండల కేంద్రంలో పలు గ్రామాల్లో ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

## రహదారి భద్రత సామాజిక బాధ్యత

#### రహదారి భద్రత నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలి

**కోదాడ, జనవరి 1, ప్రభాతవార్త:** రహదారి భద్రత సమాజంలో అందరి బాధ్యత అని టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు, మునిసిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ లు అన్నారు. బుధవారం పట్టణం లో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వ హించిన జాతీయ రహదారి భద్రత మాసోత్స వాల ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడారు. ప్రమాదాలకు అజాగ్రత్త ఒక్కటే ప్రధాన కారణమని, జాగ్రత్తగా ఉంటే ప్రమాదాలు జరగవన్నారు ప్రభుత్వం నిర్దేశించిన భద్రత నిబంధనలను డ్రైవర్లు పాటించాలని సూచించారు. వాహనాల డ్రైవింగ్ లో నిర్లక్ష్యం వహిస్తే తమ ప్రాణం తో పాటు ఇతరుల ప్రాణాలు కూడా పోతాయని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ,అతివేగం, అజాగ్రత్త, ఓవర్ లోడ్ వంటివి ప్రమాదాలకు కారణం అవుతున్నాయన్నారు. కోదాడ ఎం వి ఐ షేక్ జిలాని మాట్లాడుతూ ప్రతి వాహన డ్రైవర్ రోడ్డు భద్రత నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు నిబంధనలను అతిక్రమించడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.

# ఆదర్శవంతమైన జీవనంను గడపండి

## విచారణ గురువులు వినయ్

కామేపల్లి, జనవరి 1 (ప్రభాతవార్త):

సమాజంలో ప్రతి ఒక్కరు సత్‌ప్రవర్తనతో మెలిగి ఆదర్శవంతమైన జీవనంను గడపాలని సింగరేణి విచారణ గురువులు రెవ.గార వినయ్‌పిలుపునిచ్చారు.నూతన సంవత్సరంను పురస్కరించుకుని కామేపల్లి ఆర్‌సిఎం చర్చిలో బుధవారం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. క్రైస్తవ సోదరులకు కేకు కట్ చేసి స్వీట్లను పంపిణీ చేసి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.వేడుకల ప్రాధాన్యతను వివరించారు. క్రీస్తు సందేశంను చాటిచెప్పారు.క్రైస్తవ సోదరులు జీసస్‌సందేశానికి అనుగుణంగా నడుచుకుని క్రీస్తు ప్రేమలోజీవించాలని కోరారు.నడవడిక, జీవవి



ఆలపించారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని విచారణ గురువులు రెవ.వినయ్‌ను పంతులు శిలపాక వీరభద్రం,సంఘస్తులు ఘనంగా సన్మానించారు.ఘనంగా నిర్వహించిన ఈ

సందీప్,భిక్షం,మంగతాయి, సునీత, చిలుముల ఉపేంద్రమ్మ, సిహెచ్ స్వరూప,మాగంటి నాగమణి,నాగలక్ష్మి,కురం రాంబాయమ్మ,మేదర లక్ష్మి,తేలూరి కురవమ్మ,సైదమ్మ, ప్రణీత్,బన్నీ,చిట్టి, ఉమాదేవి,కీర్తి,సత్యావతి,







ధా నం, ఆధ్యాత్మికత అందరికీ స్ఫూర్తినిచ్చేదిగా ఉండాలన్నారు.క్రమం తప్పకుండా ప్రార్ధన జీవితాన్ని గడపటం మోక్షమార్గానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు.క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్ధనల్లో భారీ సంఖ్యలో పాల్గొన్నారు.జీసస్,నూతన సంవత్సర గీతాలను

వేడుకల్లో పంతులు ఎస్.వీరభద్రం,శిలపాక శేషయ్య,చిలుముల ఆనందరావు,చిప్పలపల్లి పుల్లయ్య,చిప్పలపల్లి రఘుపతి,మార్కపూడి రాంబాబు,శిలపాక మహేష్,బుట్టి ప్రభాకర్,బుట్టి గోపి,బుట్టి నాగరాజు, చిలుముల గణేష్, వీరబాబు,శ్రీకాంత్,చిప్పలపల్లి ప్రవీణ్,మాగంటి

భాగ్యమ్మ, బుట్టి షాహీనా,కుమారి, ప్రియాంక,ఏనూటి సునీల్, ప్రమీల,అచ్చమ్మ, ముప్పాల కార్తీక్,మానస,చిప్పలపల్లి ఐలమ్మ,సింగ్, చిలుముల రమేష్ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కోడిపందాల స్థావరాలపై పోలీసుల దాడి



ఎర్రుపాలెం, జనవరి 1, (ప్రభాతవార్త):

మండల పరిధిలోని గుంటుపల్లి గోపారంలో కోడిపందాల స్థావరాలపై బుధవారం ఎస్ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో సిబ్బంది నిర్వహించారు. కోడిపందాలు నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు దాడి చేసి పదిమందిని అదుపులోకి తీసుకొని రూ.4200నగదు, రెండు కోడిపుంజులు, 8ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు ఎస్ఐ వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బంగారం దుకాణంలో చోరీ సొత్తు రికవరీ

గుండాల, (ప్రభాతవార్త):



గుండాల మండల కేంద్రంలోని మణికంఠ నగల షాపులో చోరీ జరిగిన సంఘటన విధితమే, చోరీ జరిగిన మూడు రోజుల్లోనే నిందితులను పట్టుకొని వారి వద్దనుండి చోరీ సొత్తును రికవరీ చేసి బాధితుడికి అందజేశారు. మండల కేంద్రంలోని మణికంఠ జువెలరీ యజమాని కదిరి శ్రీనివాస్ కు బుధవారం వెండి ఆభరణాలను ఎస్సై రాజమౌళి అందించారు. అనంతరం ఎస్సై రాజమౌళి మాట్లాడుతూ గత నెలలో మండల కేంద్రంలో చోరీ సంఘటన తెలుసుకున్న వెంటనే స్పందించి నిందితులను చేదించి పట్టుకొని వారి వద్ద నుండి నగలను సైతం స్వాధీన పరుచుకోవడం జరిగిందన్నరు స్థానిక పోలీస్ ప్రజల సంక్షేమం రక్షణ కోసం ఎల్లవేళలా పనిచేస్తుందని ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా అనుమానిత వ్యక్తులు గ్రామంలో కానీ మండలంలో కానీ సంచరిస్తే పోలీస్ వారికి తెలియచేయాలని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని స్థానిక ఎస్సై రాజమౌళి పేర్కొన్నారు

# కామేపల్లిలో ఘనంగా న్యూఇయర్ వేడుకలు

## స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్న మండల వాసులు

కామేపల్లి, జనవరి 1 (ప్రభాతవార్త):

కామేపల్లి మండల వ్యాప్తంగా బుధవారం న్యూఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.నూతన సంవత్సరంను పురస్కరించుకుని ఒకరికొకరు పరస్పరం శుభాకాంక్షలు తెలిపారు.స్వీట్లు, కేకులు పంపిణీ చేసి సందడి చేసారు.వివిధ ఆలయాల్లో, మందిరాల్లో,చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనా కార్యక్రమాలు నిర్వహించారు.కొత్త సంవత్సరం అన్ని విధాలుగా తమకు మేలు జరగాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ప్రజలు వేడుకున్నారు.గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది వేడుకల ప్రాధాన్యత కొంత పెరిగింది.పండితాపురం తదితర గ్రామాల్లో వేడుకలను సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు.కామేపల్లి ఆర్‌సిఎం చర్చిలో





నిర్వహించిన వేడుకలలో విచారణ గురువులు రెవ.గార వినయ్,పంతులు ఎస్.వీరభద్రం,శిలపాక శేషయ్య,చిలుముల ఆనందరావు,చిప్పలపల్లి పుల్లయ్య,చిప్పలపల్లి రఘుపతి,మార్కపూడి రాంబాబు,శిలపాక మహేష్,బుట్టి ప్రభాకర్,బుట్టి గోపి,బుట్టి నాగరాజు,చిలుముల గణేష్,వీరబాబు, శ్రీకాంత్,చిప్పలపల్లి ప్రవీణ్,మాగంటి సందీప్,భిక్షం,మంగతాయి, సునీత, చిలుముల ఉపేంద్రమ్మ, సిహెచ్ స్వరూప,మాగంటి నాగమణి,నాగలక్ష్మి,కురం రాంబాయమ్మ,మేదర లక్ష్మి,తేలూరి కురవమ్మ,సైదమ్మ, ప్రణీత్,బన్నీ,చిట్టి,ఉమాదేవి,కీర్తి,సత్యావతి,భాగ్యమ్మ,బుట్టి షాహీనా,కుమారి,ప్రియాంక,ఏనూటి సునీల్,ప్రమీల,అచ్చమ్మ,ముప్పాల కార్తీక్, మానస, చిప్పలపల్లి ఐలమ్మ,సింగ్,చిలుముల రమేష్,కామ రోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ఏట ఐదు లక్షలు

## మీ అందరి సహకారంతో ఏడాది కాలం పూర్తి చేశా :ఎమ్మెల్యే

సత్తుపల్లి జనవరి 1 (ప్రభాత వార్త)

ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ప్రతి యాట తన సొంత నిధులు రూ 5 లక్షల రూపాయలు ఇచ్చిన మాట ప్రకారం గత ఏడాది 5 లక్షలు ఈ ఏడాది కూడా ఐదు లక్షలు ఇవ్వనున్నట్లు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్లు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే దంపతులు కేక్ కట్ చేసి నూతన సంవత్సర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కొత్త సంవత్సరంలో నియోజకవర్గ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ



తాము ఎన్నికల ముందు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులందరకు ప్రతి యాట ఐదు లక్షలు ఇస్తానన్న మాట ప్రకారం ఇస్తున్నామని అన్నారు. గడిచిన ఏడాది కాలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రులైన బట్టి విక్రమార్క తుమ్మలనాగేశ్వరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ల సహాయ సహకారాలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూ వస్తున్నానని వారన్నారు. గడిచిన ఏడాది కాలం జర్నలిస్టులు అందరూ సహాయ సకారాలు అందించారని ముందు ముందు కూడా సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. నియోజకవర్గంలో నిధులు లేక గతంలో ప్రారంభించిన పనులు ఆగిపోయినటువంటి పనులన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి నిధులు మంజూరు చేయించి దశలవారీగా అన్ని పనులు పూర్తి చేపిస్తామని ఎమ్మెల్యే దంపతులు ఈ సందర్భంగా అన్నారు. అభివృద్ధి పనులు మరింత యాగవంతంగా ముందుకు తీసుకెళ్లడానికి నియోజకవర్గంలోని అన్ని వర్గాలకు చెందిన ప్రజలు సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజలారని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు చల్లగుండ్ల నరసింహారావు ఎండి కమల్ పాషా పింగళి శామ్యూల్ ఇమిడి ప్రసాదు పలువురు హాజరైన వారిలో ఉన్నారు.




# భక్తుల విడిది నివాస గృహాల పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

-6వ తేదీలోపు ఏర్పాట్లు పూర్తి అవ్వాలి

-9వ తేదీన అధికారులు భక్తులకు తెలిసేలా కార్యక్రమాలు రూపొందించాలి

-జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, ఐటిడిఏ పీవో బీ.రాహుల్

భద్రాచలం, (ప్రభాతవార్త) :

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్యాటకుల కోసం బసచేసే తాత్కాలిక విడిది హట్స్ నివాస గృహాలు అనుకున్న సమయం కంటే ముందుగానే పూర్తి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులకు సూచించారు. బుధవారం గోదావరి కరకట్ట ఖాళీ ప్రదేశాలలో నిర్మాణం చేపడుతున్న పర్యాటకుల విడిది గృహాలను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ తో కలిసి ఆయన పరిశీలించారు. గృహాలలో పర్యాటకులు బస చేయడానికి కల్పించవలసిన వసతులు మరియు వారికి విడిదిలో కల్పించవలసిన భోజన సౌకర్యాలు గురించి అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రివర్ ఫెస్టివల్ 9వ



తారీఖు నాడు ప్రారంభిస్తున్నందున దానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఆరో తారీకు లోగా పూర్తి చేసి రెండు రోజులు లాంచనంగా ట్రైలింగ్ నిర్వహించాలని, తొమ్మిదో తారీఖు న పూర్తిస్థాయిలో సంబంధిత అధికారులు ఎవరికి అప్పగించిన పనులు సమన్వయంతో వచ్చే భక్తులకు తెలిసే విధంగా కార్యక్రమాలు రూపొందించుకొని ప్రారంభించాలని అన్నారు. విడిది చేసే గృహాలలో ట్రైబల్ వంటకాలు మాత్రమే సరఫరా చేయాలని, వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ పడ చేయకుండా డస్ట్ బిన్స్ ఏర్పాట్లు చేయాలని అలాగే కరకట్ట దగ్గర ఏర్పాటు చేసే స్టాల్స్ లో ముఖ్యంగా ట్రైబల్ కు సంబంధించిన వాటికి ప్రాముఖ్యత ఇవ్వాలని, ఆ స్టాల్స్ లో తేనె, కరక్కాయ పొడి, గిరిజనుల పాతకాలపు నగలు, వేదురు వస్తువులు, కుమ్మరి కమ్మరి వస్తువులు, సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాట్లు చేసి పర్యాటకులకు అమ్మకాలు జరిపే వస్తువులు ప్రత్యేకంగా డిజైన్ గా ప్యాక్ చేసి సరసమైన ధరలకు అందించే విధంగా చూడాలని, పర్యాటకులు మరల మరల సందర్శించే విధంగా ఆకర్షణగా ఉండేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. గిరిజన వంటకాలలో రెండు మూడు రోజులు శాఖాహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అందరూ సమన్వయంతో అప్పగించిన పనులు పూర్తిచేసి భద్రాచలం కు మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, ఇరిగేషన్ డి ఈ వెంకటేశ్వర్లు, ఏ ఈ వెంకటేశ్వర్, ఏ సి ఎం ఓ రమణయ్య, మిషన్ భగీరథ రాజారావు, ఏపీఎంలు జగదీష్, కిషోర్, జేడీఎం హరికృష్ణ, జిపిఈఓ శ్రీనివాసరావు, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టిన విక్రాంత్‌కుమార్

భద్రాచలం, (ప్రభాతవార్త) :



భద్రాచలం అసిస్టెంట్ సూపరింటెండెంట్‌గా ఆఫ్ పోలీసు (ఏఎస్పీ)గా విక్రాంత్‌కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఏఎస్పీగా విధులు నిర్వహించిన అంకిత్‌కుమార్ సంక్వార్ అక్టోబర్ 3 నుంచి ప్రత్యేక శిక్షణ కోసం వెళ్ళగా ఆయన స్థానంలో మణుగూరు డీఎస్పీ రవీంద్రరెడ్డి ఇంచార్జ్ ఏఎస్పీగా అదనపు బాధ్యతలు నిర్వహించారు. గ్రౌహౌండ్స్‌లో విధులు నిర్వహిస్తున్న విక్రాంత్‌కుమార్‌ను భద్రాచలం ఏఎస్పీగా బదిలీ చేయడంతో బాధ్యతలను చేపట్టారు. దీంతో నూతన ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌కు పలువురు పోలీసు అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. భద్రాద్రి జిల్లాలో ఇటీవల పనిచేసిన అనుభవం ఉందని తెలియజేశారు.

## జాతర దుకాణాల నిర్వహణకు వేలంపాటలు

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :



దుమ్ముగూడెం గ్రామంలో శ్రీముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర సందర్భంగా జాతర 9 రోజులు ఆలయ ప్రాంగణంలో వివిధ దుకాణాలు నిర్వహించు కునేందుకు వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ చుక్క గణేష్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 03.02.2025 నుంచి 11.02.2025 వరకు 9 రోజుల పాటు శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర దుమ్ముగూడెం గ్రామంలో నిర్వహిస్తున్నారు. జాతరలో ఆలయ ప్రాంగణంలో వివిధ దుకాణాలను నిర్వహించుకునేందుకు ఈ నెల 5వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు దేవాలయం వద్ద దుకాణాలకు వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 1.జాతర తొమ్మిది రోజులు కొబ్బరికాయలు అమ్ముకొనుట, 2.జాతర నుంచి జాతర (రెండు సంవత్సరాల పాటు) వారం వారం కొబ్బరికాయలు అమ్ముకొనుట, 3.లడ్డూ ప్రసాదాలు అమ్ముకొనుట, 4.కొబ్బరిచిప్పలు సేకరించుట, 5.తలనీలాలు సమర్పణ, 6.గుడిలో ఫోటోలు తీయుట, 7.ఐస్‌క్రీంలు అమ్ముకొనుట, 8.పాదరక్షలు భద్రపరుచుట, 9.అమ్మవారి ప్రాంగణంలో అమ్మవారి ఫోటోలు అమ్ముకొనుట తదితర దుకాణాల నిర్వహణకు వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ పెట్టిన నియమ నిబంధనలు పాటించాలని, వేలంపాటలో పాల్గొనుటకు ఆసక్తి గల వారు, వేలంపాట నిర్వహణ రోజు దేవాలయ కమిటీ ప్రకటించిన సమయానికి ముందు హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## 13వ రోజుకు చేరిన సీఆర్‌టీల సమ్మె

భద్రాచలంక్రైం, (ప్రభాతవార్త) :



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయుల ఉమ్మడి ఖమ్మం జిల్లా 273 మంది ఆధ్వర్యంలో ఐటీడీఏ భద్రాచలం ఎదురుగా నిరవధిక సమ్మె బుధవారం 13కు చేరుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు శ్రీను,ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి కుమార్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సక్రం, వీరన్న ఆధ్వర్యంలో వంటి కాలిపై ఉండి నిరసన తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ , జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి కుమార్ జిల్లా నాయకులు, రాజేష్, వెంకటేశ్వర్లు, జిల్లా నాయకుడు, భాస్కర్, జిల్లా నాయకుడు భూక్యా కోటయ్య , సురేష్, సక్రు,మహిళా అధ్యక్షులు , సరస్వతి ,రూపా, నిర్మల, కలమ జ్యోతి,ట్రెజరీ వేంకట్,పాంచాలి, రూప్లా,జిల్లా, రాష్ట్ర నాయకులు మహిళా నాయకులు నిర్మల,సునీత, వెంకటరమణ బుచ్చయ్య, నరసింహారావు,నాగేశ్వరావు,రమేష్, జోహార్, బాబు సింగ్,నరేష్ ,జ్యోతి, సుజాత, వెంకటరమణ , తదితరులు పాల్గొన్నారు.

## కూర్మావతారంలో పర్ణశాల రామయ్య దర్శనం


దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :



వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా భద్రాచలం దేవాలయానికి అనుబంధ దేవాలయమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల పుణ్యక్షేత్రంలో బుధవారం శ్రీసీతారామచంద్రస్వామి వారు కూర్మావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవతలు, రాక్షసులు మందర పర్వతాన్ని కవ్వంగా, వాసుకి అనే పామును తాడుగా చేసుకుని, అమృతానికై క్షీరసాగరాన్ని చిలుకుతున్న సమయంలో ఏ ఆధారం లేక మందరగిరి మునిగిపోగా, దేవతలు, రాక్షసుల ప్రార్థనపై శ్రీహరి కూర్మావతారాన్ని ధరించి మందర పర్వతాన్ని తన వీపున నిలువుకుని పైకెత్తి సహాయపడ్డాడు. ఈ అవతారాన్ని దర్శించుట వలన శనిగ్రహ సంబంధమైన దోషాలు తొలగుతాయని భక్తుల నమ్మకం. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కూర్మావతారంలో ఉన్న స్వామి వారిని ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టేజిపై గల సింహాసనంపై కూర్చోబెట్టి భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లను చేశారు. మధ్యాహ్నం సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య హరికథ కాలక్షేపం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి ఉత్సవమూర్తులను, కోలాటాలు, వేదమంత్రోచ్ఛరణాలు, మంగళవాయిద్యాల నడుమ, తిరువీధి సేవను నిర్వహించారు. అనేకమంది భక్తులు స్వామి వారిని దర్శించుకుని తరించారు. ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, ముఖ్య అర్చకులు శేషం కిరణ్‌కుమారాచార్యులు, భార్గవాచార్యులు, వేదపండితులు మల్లూరి రవికుమార్‌శర్మ, నలదీగల నర్సింహాచార్యులు, వెంకటాచార్యులు, భరద్వాజాచార్యులు, ఆలయ సిబ్బంది శివ, రాము, తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపురం శివాలయంలో జాయింట్ కలెక్టర్ పూజలు

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :



దుమ్ము గూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో ఉన్న చిన్నఅరుణాచల క్షేత్రంలో జిల్లా జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్ దంపతులు బుధవారం స్వామి వారిని దర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి జాయింట్‌కలెక్టర్ వేణుగోపాల్ దంపతులను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం సహస్ర లింగాలకు అభిషేకాలను నిర్వహించారు. చిన్నఅరుణాచలేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఫలించిన సిపిఐఎం పోరాటం

-కుకట్ పల్లి, బిహెచ్ఎల్

ఆర్టీసీ సర్వీస్‌ల పునరుద్ధరణ

భద్రాచలం అర్బన్, (ప్రభాతవార్త) :



ఇటీవల కాలంలో నష్టాల పేరుతో ఆయా సర్వీసులను ప్రజా ఆమోదం లేకుండా ఆర్టీసీ అధికారులు రద్దు చేయడంతో తప్పని పరిస్థితులలో ఈ ప్రాంత ప్రయాణికులు ప్రైవేట్ బస్సులు నమ్ముకోవలసిన పరిస్థితి ఏర్పడగా సిపిఐ(ఎం) బృందం మొదటి దఫాగా డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందించి బిహెచ్ఇఎల్ కుకట్‌పల్లి సర్వీసింగ్ రద్దు చేయడంతో జరిగే నష్టాన్ని వివరించి ఆయా సర్వీసులను పునర్దించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం విన్నపాని అధికారులు పెడచెవిన పెట్టిన ఫలితంగా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆర్టీసీ డిపో ముందు ధర్నాకు దిగి సర్వీసును పునర్నించేంతవరకు భద్రాచలం డిపో నుండి ఒక బస్సును కూడా కదిలించే ప్రసక్తే లేదని హెచ్చరించి ధర్నాని కొనసాగించారు. పోరాటం ఉధృతం అవుతుందన్న విషయాన్ని గుర్తించిన ఆర్టీసీ అధికారులు సిపిఎం బృందంతో చర్చలు జరిపి జనవరి 1 నుండి కుకట్‌పల్లి, బిహెచ్ఎల్ సర్వీస్ లు ప్రారంభం చేస్తామని, అదేవిధంగా గతంలో లాగానే కార్మికులకు మూడు రోజుల మాస్టరు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సిపిఎం బృందానికి ఇచ్చిన హామీ మేరకు జనవరి 1 నుండి రద్దయిన సర్వీసులు గతంలో లాగానే డ్రైవర్లకు మూడు మాస్టర్ల అవకాశాన్ని కల్పిస్తూ డిపో మేనేజర్ తిరుపతి పత్రిక ప్రకటన విడుదల చేశారు. గతంలో భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యుల కొరత నిరసిస్తూ సిపిఎం చేసిన దశ వారి పోరాట ఫలితంగా ప్రభుత్వ వైద్యశాలకు వైద్య సిబ్బందిని సాధించుకున్న విజయం మరువక ముందే మరోసారి ఈ ప్రాంత ప్రజల తరపున సిపిఎం చేసిన పోరాటం ఫలితాన్ని ఇచ్చి సామాన్య ప్రజలకు ఆర్టీసీ సేవలు అందుబాటులోకి వచ్చాయని ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సంక్షేమ బోర్డు ద్వారానే పథకాలు అమలు చేయాలి

సారపాక, (ప్రభాతవార్త) :

బూర్గంపాడు మండల సారపాక సిఐటియు ఆఫీసులో భవన నిర్మాణ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశం బొల్లి ధర్మ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ...కార్మికులకు అమలు అవుతున్న నాలుగు రకాల సంక్షేమ పథకాలు అమలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించేందుకు కార్మిక శాఖ ద్వారా ప్రభుత్వం పిలిపించిన టెండర్ల ప్రక్రియను రద్దు చేయాలని, బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలను అమలు చేయాలని, ఆధార్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగేందర్, వెంకన్న, భరత్, చిట్టి బాబు, ఐఎస్ శ్రీను, కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గడప కొమరమ్మ కు నివాళులర్పించిన కూసన

రుద్రంపూర్, జనవరి 1 - ప్రభాతవార్త:



టీబీజీకేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య మాతృమూర్తి గడప కొమరమ్మ మృతి చెందటం పట్ల వారి స్వగృహానికి వెళ్లి గడప కొమరమ్మ మృతదేహానికి టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్, బాబు క్యాంప్ మాజీ ఎంపీటీసీ కూసన వీరభద్రం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట టీబీజీకేఎస్ నాయకులు చిలక రాజయ్య , సకినాల సమ్మయ్య , నిమ్మల సాగర్ , జాగృతి ప్రసాద్, నాగరాజు, లట్టి జగన్మోహన్, కుమారస్వామి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ఐ ఏ ఎల్ టేబుల్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా జడ్జి పాటిల్ వసంత్



కొత్తగూడెం లీగల్, జనవరి 1 - ప్రభాతవార్త:

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో రూపొందించిన టేబుల్ క్యాలెండర్, ప్యాకెట్ క్యాలెండర్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. బుధవారం లైబ్రేరియన్ హాల్లో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణలో ఆయన మాట్లాడుతూ... న్యాయవాదులు రోజువారి తమ విధులను నిర్వహించుకునేందుకు అనుగుణంగా ఉందన్నారు. కోర్టు రోజువారి పని దినాలు, పండుగలు సెలవు మొదలైన వివరాలతో



సమగ్రంగా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో రూపొందించటమ్ అభినందనీయమని అన్నారు. ఐ ఏ ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యలమోలు ఉదయభాస్కరరావు మాట్లాడుతూ... న్యాయ వాదులు క్రమశిక్షణ, విలువలతో కూడిన పని విధానాన్ని అలవర్చుకొని బార్ అండ్ బెంచ్ సమన్వయంతో పని చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో జిల్లా న్యాయ సేవ అధికారి భానుమతి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ బి రామారావు ,ఒకటవ ,రెండవ అదనపు జూనియర్ న్యాయమూర్తులు సుచరిత, సాయిశ్రీ, భద్రాచలం న్యాయమూర్తి శివ నాయక్, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయన, సీనియర్ న్యాయవాదులు పోసాని రాధాకృష్ణ మూర్తి, ఊట్కూరి పురుషోత్తం ,పుల్లయ్య, సుధాకర్, ఐఏఎల్ రాష్ట్ర నాయకులు బాగా మాధవరావు ,మునిగడప వెంకటేశ్వర్లు ,ఉప్పు శెట్టి సునీల్ ,మనుబోతుల సత్యనారాయణ, జియా హుల్ హసన్ ,యాస మోనిక, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సంధు ప్రవీణ్, సాదిక్ పాషా, ప్రతిభ, దూదిపాల రవికుమార్, సీనియర్ , జూనియర్ న్యాయవాదులుపీపీలు పాల్గొన్నారు.

## జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా చీకటి కార్తీక్

కొత్తగూడెం, జనవరి 1 - ప్రభాతవార్త:



ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా చీకటి కార్తీక్ గెలుపొందారు. భద్రాద్రి కొత్తగూడెం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనపై నమ్మకంతో తనకు వెన్నుదన్నుగా ఓట్లు వేసి గెలిపించిన యువతకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, శ్రేయోభిలాషులకు, స్నేహితులకు, హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా యువతకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా పరిధిలో ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేందుకు ప్రయత్నిస్తామని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. సామాన్యుడి సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని చీకటి కార్తీక్ తెలిపారు.

## కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రజాక్




రుద్రంపూర్, జనవరి 1 - ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్, జీఎం ఆఫీస్, డిపార్ట్మెంట్స్‌లో ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఐఎన్టియుసి నాయకులతో కలిసి పాల్గొని ఉద్యోగులను , అధికారులను, డివిల్ఆర్ కార్మికులను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో కొత్త సవాళ్లను ఎదుర్కొంటూ, అందరితోను చైతన్య భావనతో కలిసి పని చేస్తూ సింగరేణి సంస్థను ముందుకు తీసుకెళ్లే విధంగా మనందరం కష్టపడే మనస్తత్వంతో, సేఫ్టీ తో కూడుకున్న ఉత్పత్తి ఉత్పాదకతను పెంపొందిస్తూ, కొత్తగూడెం ఏరియాని విజయ పదంలో నడిపించే విధంగా ఉద్యోగులు, సూపర్వైజర్లు, అధికారులు కృషి చేయాలన్నారు., అలాగే వీ.కే, ఓ.సి.పి, త్వరగా వచ్చే విధంగా చూడాలని, డివిల్ఆర్ కార్మికులు వారి సమస్యలను రజాక్‌కు వివరించడం జరిగింది. వారి సమస్యలను కనీస వేతనాల మండలి చైర్మన్ ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్ళి తీసుకొని వెళ్లి, వేతనాలు పెంచే విధంగా చూస్తామని తెలపడం జరిగింది. ఎండి సత్తార్ పాష, సాగర్, అశోక్ లక్ష్మణ్ రాజు ,పోశం శ్రీనివాస్, సీతారామరాజు, చందులాల్, యాకుబుద్దీన్, సముద్రాల శ్రీనివాస్, టిఆర్ఎస్ రాజు, బాబు దిన్, రాజయ్య, కొప్పుల కుమార్, సలిగంటి శ్రీనివాస్, కృష్ణ, సత్యనారాయణ, చంద్రశేఖర్ జడల, శ్రీమన్నారాయణ,జి.వి.ఎల్ శ్రీనివాస్, వేణుగోపాల్,పి.అంకుస్, ఎండి గౌస్, శ్రీహరి, వెంకటేశ్వర్లు, అరవింద్, కిషోర్, కుమార్ కుమార్ ఉమర్ శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరరావు మృతి

కొత్తగూడెం టౌన్, జనవరి 1 - ప్రభాతవార్త:



కొత్తగూడెంలో 1991-92లో మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన రాజేశ్వరరావు హైదరాబాద్‌లో గుండెపోటుతో బుధవారం మృతి చెందారు. గురువారం ఆయన అంత్యక్రియలు జరగనున్నాయని కుటుంబ సభ్యులు తెలిపారు. కొత్తగూడెం అభివృద్దికి ఆయనే ఆద్యుడు. సిమెంట్ రోడ్లు, సెప్టిక్ టాయిలెట్స్, డ్రైనేజీ సిస్టం ఆయనే ప్రారంభించారు. ప్రజా నాట్యమండలి సహకారంతో అక్షరదీపం కార్యక్రమంతో తండాల్లో విస్తృత కార్యక్రమలు నిర్వహించారు. అడిషనల్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ హైదరాబాద్‌గా ఉన్నప్పుడు రూ.2 కోట్ల నిధులు ప్రత్యేకంగా కేటాయించడం వారికి కొత్తగూడెం మీద ఉన్న అభిమానానికి నిదర్శనం. ఆయన అకాల మృతికి వైద్యులు కోటేశ్వరరావు, కనకరాజు, న్యాయవాది రమేష్ కుమార్ మక్కడ్, రాంచందర్‌రావు, జునుమాల రమేష్‌లు విచారం వ్యక్తం చేశారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## యువ న్యాయవాదులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

### - నూతన సంవత్సర వేడుకల్లో కేక్ కట్ చేసిన జిల్లా జడ్జి పాటిల్‌వసంత్



కొత్తగూడెం లీగల్, జనవరి 1 - ప్రభాతవార్త:

యువ న్యాయవాదులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుని, సమాజానికి ఆదర్శప్రాయంగా మంచి న్యాయసేవలు అందించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అన్నారు. జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని న్యాయవాదులకు, న్యాయశాఖ సిబ్బందికి, పోలీసు అధికారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని మాట్లాడుతూ... బార్ అసోసియేషన్ అభివృద్ధి దిశగా కృషి చేస్తామని, ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల స్థానాలు భర్తీ చేయాలని కోరుతూ సంబంధిత అధికారులకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు భానుమతి, రామారావు, ఏ. సుచరిత, కే. సాయిశ్రీ, టి. శివ నాయక్, చంద్రికా రెడ్డి, ప్రభుత్వ న్యాయవాదులు పివిడి లక్ష్మీ, విశ్వశాంతి, లావణ్య, బార్ కార్యవర్గ సభ్యులు తోట మల్లేశ్వరరావు, ఎంఎస్ఆర్ రవిచంద్ర, సాదిక్ పాషా, నల్లమల ప్రతిభతో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం న్యాయవాద వృత్తి పురోగతికి, సమాజానికి న్యాయసేవల వృద్ధికి ప్రేరణగా నిలిచిందని వక్తలు అభిప్రాయపడ్డారు.

## డీఎస్పీతో కలిసి మొక్కలు నాటిన విశ్వామిత్ర చౌహాన్




కొత్తగూడెం టౌన్, జనవరి 1 - ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణకై తన వంతు బాధ్యతగా గత రెండు సంవత్సరాలుగా ప్రతిరోజు మొక్కలు నాటుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్న చిన్నారి మూడ్ విశ్వామిత్ర చౌహాన్ ఆంగ్ల నూతన సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా డీఎస్పీ కార్యాలయ ఆవరణలో డీఎస్పీ రెహమాన్‌తో కలిసి వాటర్ ఆపిల్ మొక్కను నాటారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ... చిన్నతనంలోనే మొక్కల పట్ల మక్కువతో పర్యావరణం పరిరక్షణకై మొక్కలు నాటుతున్న విశ్వామిత్ర చౌహాన్ అభినందనీయుడని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని నూతన సంవత్సరమును పురస్కరించుకొని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న విశ్వామిత్ర చౌహాన్ భవిష్యత్తులో మరిన్ని మొక్కలు నాటాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రకృతి ప్రేమికుడు డీఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మొక్కలు నాటిన వారిలో జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి, చుంచుపల్లి సిఐ రాయల వెంకటేశ్వర్లు, చుంచుపల్లి ఎస్సై రవికుమార్‌లు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు



*మణుగూరు, (ప్రభాతవార్త), జనవరి 01 :* నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా బుధవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు పలువురు అధికారులు, పార్టీ నాయకులు, పలు సంఘాల నాయకులు, అభిమానులు మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు




కార్యాలయం ప్రజాభవన్‌లో కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు, పినపాక, గుండాల, ఆళ్లపల్లి మండలాల పలు శాఖల ప్రభుత్వ అధికారులతో పాటు పోలీసు, ఫారెస్ట్ శాఖ అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానంగా అన్ని మండలాల కాగ్రెస్ పార్టీ నాయకులు కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరులోని పలు అసోసియేషన్ నాయకులు కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరు, పినపాక, అశ్వాపురం, బూర్గంపాడు, గుండాల, ఆళ్లపల్లి, కరకగూడెం మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు యూత్ నాయకులు కలిసి ఎమ్మెల్యే పాయంకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ తమ తమ రంగాల్లో విజయం సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అందరికి ఆయన న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.

### ఎమ్మెల్యే పాయంను కలిసిన సింగరేణి అధికారులు



*మణుగూరు, (ప్రభాతవార్త), జనవరి 01 :* పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో మణుగూరు ఏరియా సింగరేణి జీఎం దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో అధికారులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### 14టైర్స్ టిప్పర్ ఓనర్స్ డైరీ ఆవిష్కరించిన పాయం



*మణుగూరు, (ప్రభాతవార్త), జనవరి 1:* పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరులో 14టైర్స్ టిప్పర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ సొసైటీ 2025 న్యూ ఇయర్ డైరీ బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ముప్పారపు రామారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు



*పాల్వంచ టౌన్, జనవరి 1 - (ప్రభాతవార్త):* నూతన సంవత్సరం సందర్భంగా పెద్దమ్మతల్లి అమ్మవారిని అధిక సంఖ్యలో బుధవారం దర్శించుకున్నారు. ఆంగ్ల నూతన సంవత్సరం పురస్కరించుకొని అమ్మవారిని దర్శించుకునేందుకు ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి బారులు తీరడంతో ఆలయ ప్రాంగణం





సందడిగా మారింది. నూతన సంవత్సరం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు ప్రసాదం, మంచినీటి వసతి ఏర్పాట్లు ఆలయ ఈవో రజినికుమారి, సిబ్బంది పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పెద్దమ్మతల్లిని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి దేవస్థాన వేద పండితులు, అర్చకులు ఆశీర్వచనం చేశారు.

## రైతులకు సేవ చేయడమే పాల్వంచ సొసైటీ పాలకవర్గం లక్ష్యం



*పాల్వంచ టౌన్, జనవరి 1 - (ప్రభాతవార్త):* పాల్వంచ మండలంలోని రైతులకు సేవ చేయడమే పాల్వంచ సొసైటీ పాలకవర్గం లక్ష్యం అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం సొసైటీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... నిత్యం రైతులకు అందుబాటులో వుంటూ, వారికి సకాలంలో ఎంఆర్‌పీ ధరలకు ఎరువులు, సబ్సిడీపై విత్తనాలు, రుణాల పంపిణీ, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు వంటి చర్యలు చేపడుతున్నామని, రైతులు సొసైటీ దేవాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామ మోహన్ రావు, కనగాల నారాయణ, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, సామా జనార్దన్ రెడ్డి, మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్, సొసైటీ దినివీ బి లక్ష్మీనారాయణ, సురేందర్ రెడ్డి, లక్ష్మీ, శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే పాయంను కలిసిన పోలీసు అధికారులు

*మణుగూరు, (ప్రభాతవార్త), జనవరి01 :* పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో మణుగూరు సబ్‌డివిజన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. పినపాక నియోజకవర్గంలోని మణుగూరు, అశ్వాపురం, ఏడూళ్ల బయ్యారం పోలీసు స్టేషన్ల సీఐలు ఎస్.సతీష్‌కుమార్, అశోక్‌రెడ్డి, వెంకటేశ్వర్లు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పోలీసు స్టేషన్ల ఎస్సైలు పాల్గొన్నారు




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

### యువజన కాంగ్రెస్ ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలి - రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి



*చుంచుపల్లి, జనవరి 1 - (ప్రభాతవార్త):* యువజన కాంగ్రెస్ విభాగాన్ని జిల్లాలో మరింత పటిష్టంగా చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి అన్నారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన చీకటి కార్తీక్ ను జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆళ్ళ మురళి ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో యువజన విభాగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఇప్పటి చాలా మంది జాతీయ, రాష్ట్రస్థాయి నాయకులు ఒకప్పుడూ యువజన కాంగ్రెస్ లో పనిచేసిన వారేనని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు ధ్యేయంగా యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని కోరారు. నాగేంద్ర త్రివేది, కేకే శ్రీను, బాలిశెట్టి సుందర్ రాజు, మసూద్, సుందర్ లాల్ కోరి, బాల పాసి, వాణి రెడ్డి, సత్తి రెడ్డి, వెంకటేశ్వర్లు, సాయి, కూరపటి రాజేష్ తదితరులు ఉన్నారు.

### కార్మికుల హక్కుల కోసం పోరాడుదాం...



*పాల్వంచ టౌన్, జనవరి 1 - (ప్రభాతవార్త):* కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టాల సవరణ సందర్భంగా కార్మికులు తమ యొక్క హక్కులను కోల్పోతున్నారని కార్మికుల హక్కుల కోసం కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని పౌర హక్కుల సంఘం (సీఎల్‌సీ) ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఎస్ ఉపేందర్ రావు, ఇఫ్టూ రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావులు పిలుపునిచ్చారు. 2025 నూతన సంవత్సర సందర్భంగా ఐ ఎఫ్ టి యు భవన నిర్మాణ కార్మిక సంఘం పాల్వంచ ఏరియా కమిటీ వేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ సభ బుధవారం పాల్వంచలోని మసీదు దగ్గర ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో సభ నిర్వహించడం జరిగింది. ఐ ఎఫ్ టి యు ఏరియా నాయకులు కామ్రేడ్ మంకెన వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఆవిష్కరణ సభలో వారి ప్రసంగిస్తూ... కార్మికుల జీవితాలలో నిజమైన వెలుగులు నిండాలంటే పెరిగిన ధరలకు అనుగుణంగా వారి వేతనాలు పెరగాలని వారన్నారు. దేశంలో నూతన చట్టాల సవరణల పేరుతో కార్మికుల యొక్క పోరాటఫలితంతో సాధించుకున్న హక్కులను కాలరాస్తూ ప్రశ్నించే గొంతుకులను నిర్బంధిస్తున్నారని వారన్నారు. ఈ ప్రపంచ దేశాలలో రాజకీయాలని మార్చివేసిన చరిత్ర చట్టాలనే సవరణలు చేపించిన చరిత్ర ఒక కార్మిక సంఘాలకే ఉందని ఆపటితో పోరాడాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం జిల్లా అధ్యక్షులు ఏర్పుల శ్రీను, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కొప్పుల నరసింహారావు, నిమ్మల భాస్కర్, మల్లేష్, రాజేష్, కృష్ణ, రమేష్, అఫ్జల్ ఖాన్, వెంకన్న, వెంకటేశ్వర్లు, వినోద్, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు మార్గంలో నడవండి

**అందరూ శాంతి, సమాధానం తో జీవించాలి.**

**.అంబరాన్నంటిన నూతన సంవత్సర సంబరాలు**

*మధిర జనవరి 1 ప్రభాతవార్త*

నూతన సంవత్సర ప్రారంభ వేడుకలను మధిర నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా క్రైస్తవ సోదరులు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చలను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించిన అనంతరం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ప్రసిద్ధ ఆర్సీఎం చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో చర్చి ఫాదర్ శాంతి కుమార్ సువార్త ప్రసంగాన్ని వినిపిస్తూ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఏసుక్రీస్తు మార్గంలో ఒకరికొకరు శాంతి సమాధానముతో జీవించాలని పేర్కొన్నారు. క్రీస్తు పుట్టుక గురించి సందేశమిస్తూ నేటికీ ఏసుక్రీస్తు జన్మించి 2025 సంవత్సరాలు అవుతుందని అందరూ క్రీస్తు మార్గంలో జీవించాలని కొనియాడారు. మారుతున్న కాలంలో పాప భీతులకు దూరంగా



ఉండాలని పాపుల పరిరక్షణ కోసం యేసు జన్మించినట్లు మీరు మీ జీవితంలో పాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ నూతన సంవత్సరం సందర్భంగా ప్రతి ఒక్కరికి జీవితాల్లో వెలుగులు నింపాలని ఏసుక్రీస్తు దీవెనలు మీ అందరికీ ఉండాలని వారు కోరుకుంటూ ప్రత్యేక దివ్య బలి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాలకు క్యాథలిక్ సంఘుస్తులు పెద్ద ఎత్తున చర్చిలోకి వచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలో ఉన్న 110 ఏళ్ల నాటి బాప్టిస్ట్ చర్చిలో, బయ్యారంలో ఉన్న ఆర్సీఎం చర్చిలో, గ్రామ గ్రామాన ఉన్న చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

**మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు చర్యలు**

## జమలాపురం ఆలయానికి పోటెత్తిన భక్తులు



*ఎర్రుపాలెం, జనవరి 1, ప్రభాతవార్త:*

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని బుధవారం తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. తెల్లవారుజామున ఐదున్నర గంటల నుంచి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. 30వేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఉచిత దర్శనంతోపాటు విశేష





దర్శనం, శీఘ్రదర్శనం కూడా కల్పించారు. జమలాపురం గ్రామానికి చెందిన తుళ్లూరు కోటేశ్వరరావు దంపతులు భక్తులకు ఉచిత ప్రసాదాన్ని వితరణ చేశారు. బుధవారం ఒక్కరోజే స్వామివారి అన్నిరకాల అర్జిత సేవల ద్వారా రూ.5,10,316 ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్‌రావు, ఆలయ ధర్మకర్త ఉప్పల శ్రీరామ చంద్రమూర్తి, సత్యసాయి సేవ సమితి భక్తబృందం, పాల్గొన్నారు.

## కేలండర్ ఆవిష్కరణ



*తల్లాడ, జనవరి 01, ప్రభాతవార్త*

ప్రముఖ సినీ దర్శకుడు దాసరి నారాయణరావు, పద్మల స్మారకార్థం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయం అని సినీ నిర్మాత సి. కళ్యాణ్ అన్నారు. మండల పరిధిలోని అన్నారుగూడెంకు చెందిన దాసరి పద్మ మెమోరియల్ నీడ చారిటబుల్ ట్రస్ట్ మరియు దాసరి పద్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 కేలండర్‌ను సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు, తుమ్మలపల్లి రామ సత్యనారాయణతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దాసరి నారాయణరావు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జి.నరేష్, డి. అజయ్, ఏ. వెంకటేశ్వర్లు, కె. లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## నాకు న్యాయం చేస్తారా...?

**- కారుణ్య మరణం పొందేందుకు అవకాశం కల్పిస్తారా..?**

**- మోసపోయిన మహిళ ఆవేదన..**

*తల్లాడ, జనవరి 01, ప్రభాతవార్త*



రూ. 2 లక్షలు ఋణం ఇప్పిస్తానని చెప్పి తన ఇందిరమ్మ ఇంటిని రిజిస్ట్రేషన్ చేయించుకుని రూ. 20 లక్షలు ఋణం పొంది తమను మోసం చేశారని ఆరోపిస్తూ తల్లాడకు చెందిన బజారు మంగతాయి తనను మోసం చేసిన గుంజి గురవయ్య ఇంటి ముందు నిరసన చేపట్టింది. వివరాల్లోకి వెళితే... తాను తల్లాడలో భర్తను కోల్పోయి ఒంటరిగా నివశిస్తూ హోటల్ పెట్టుకుని జీవిస్తుండగా బిల్లుపాడు గ్రామానికి చెందిన మెకానిక్ గురవయ్య తనతో సఖ్యతగా ఉంటూ రెండు లక్షల రూపాయలు ఋణం ఇప్పిస్తానని చెప్పి తన ఇంటిని ఫోర్జరీ సంతకాలతో రిజిస్ట్రార్ కార్యాలయంలో తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకుని దానిపై రూ. 20 లక్షల ఋణం తీసుకోవడంతో సకాలంలో ఋణం చెల్లించకపోవడంతో ప్రైవేట్ బ్యాంక్ వారు వచ్చి తమను ఇంటి నుండి గెంటివేశారని ఆవేదన వ్యక్తం చేసింది. గత మూడు నాలుగు నెలల నుంచి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని బుధవారం తనకు న్యాయం చేయాలని గురవయ్య ఇంటి ముందు ఆందోళన చేయడం జరిగిందని, ఇప్పటికైనా అధికారులు తనకు న్యాయం చేయకపోతే నాకు కారుణ్య మరణం పొందేందుకు అవకాశం ఇవ్వాలని వేడుకుంది. ఈమెకు పలువురు మహిళా సంఘాలు మద్దతు తెలిపాయి.

## ఎస్ఎఫ్ఐ సత్తుపల్లి నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక




*పెనుబల్లి, జనవరి 01, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన పెనుబల్లి నందు బుధవారం జరిగిన ఎస్ఎఫ్ఐ డివిజన్ సమావేశంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎస్ఎఫ్ఐ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా మల్లూరు సత్య, ఈలప్రోలు మణికంఠలను ఎన్నుకున్నట్లు ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు బెజవాడ సాయి శేషు తెలిపారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ విద్యార్థుల కోసం పోరాడే ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని, విద్యార్థి సమస్యలపై నిరంతరం ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందని, అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఎన్ఈపి 2020పై ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం పెద్ద ఎత్తున దేశ వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో ఎన్ఈపి 2020ని తీసుకురానివ్వమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ఇప్పటికీ విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటన్నారు. అలాగే నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా ప్రేమ్‌కుమార్, స్వామి, పార్వతిలను సహాయ కార్యదర్శులుగా బొల్లం కార్తీక్, భాను, అభిషేక్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, పెనుబల్లి కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తుల మృతి

*పెనుబల్లి, జనవరి 01, ప్రభాతవార్త*

డిసెంబర్ 31వ తేదీ పెనుబల్లి మండలంలో జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులు మృతిచెందారు. వివరాలిలా ఉన్నాయి.. పెనుబల్లి మండలం తాళ్ళపెంట గ్రామానికి చెందిన మీడియం అశోక్ (28) మంగళవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై వస్తుండగా గంగదేవిపాడు గ్రామ సమీపంలో గల పిల్లవాగు వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో తీవ్రగాయాలు కాగా ఆసుపత్రికి తరలించగా అక్కడి చికిత్స పొందుతూ మృతిచెందినట్లు మృతుడి భార్య సునీత స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అలాగే మండల పరిధిలోని ముగ్గు వెంకటాపురం గ్రామానికి చెందిన జుంజు నరేంద్ర (19) మంగళవారం ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఎల్ఎస్. బంజర్ గ్రామం మూల మలుపు వద్ద బైక్ అదుపు తప్పి పక్కన ఉన్న వాటర్ బోర్‌కు తగలడంతో తీవ్ర రక్త స్రావం కాగా ఖమ్మం ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సమరయోధుడు కరివేద అప్పారావు మృతి



*మధిర జనవరి 1 ప్రభాతవార్త*

సమరయోధుడు సుశీల విద్యాసంస్థల అధినేత కరివేద వెంకటేశ్వరరావు తండ్రి కరివేద అప్పారావు (85) బుధవారం మృతి చెందారు. పట్టణంలోని కరివేద స్వగృహంలో ఉంటున్న ఆయన బుధవారం తెల్లవారుజామున అస్వస్థతకు గురై చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వాతంత్ర ఉద్యమ కాలంలో ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా పనిచేసి, ఆ తర్వాత వ్యవసాయ రంగంలో ఆదర్శ రైతుగా నిలిచారు. ఆయన కుమారుడైన కరివేద వెంకటేశ్వరరావు సుశీల విద్యాసంస్థలను స్థాపించి మారుమూల మధిర ప్రాంతంలో కార్పొరేట్ స్థాయి విద్యను అందించిన సంగతి తెలిసిందే. మరో కుమారుడు రామారావు కూడా విద్యాసంస్థల నిర్వహణ బాధ్యతల్లో కీలక భూమిక పోషించారు. రామారావు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర బాధ్యులు భాగం హేమంతరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు లతోపాటుస్థానిక కాంగ్రెస్ నాయకులు టీఆర్ఎస్ నాయకులు పట్టణ ప్రముఖులు కమ్మ సేవా సమితి సభ్యులు ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు. వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు అనంతరం జరిగిన అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# కూర్మావతారంలో ఆశీర్వదించిన భద్రాద్రి రామయ్య

**-మంత్రముగ్ధులను చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**-నేడు వరాహావతారంలో స్వామి వారి దర్శనం**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శ్రీస్వామి వారు రెండువ శ్రీమహావిష్ణువు దశావతారాలల్లోని రెండవ అవతారమైన కూర్మావతారంలో భక్తులకు దర్శనమిచ్చి ఆశీర్వదించారు. మొదటగా అర్చకస్వాములు ఉత్సవమూర్తిని అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుంచి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు, వేదమంత్రాల నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి కొబ్బరికాయతో దిష్టితీశారు. అదేవిధంగా ఊరేగింపులో భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరికాయలు కొట్టి నీరాజనం పలికారు. రామయ్య తిరిగే రోడ్లన్ని కలాపు చల్లి రంగురంగుల ముగ్గులను వేశారు. భక్తులు బాణాసంచాలు కాల్చి ఘనస్వాగతం పలికారు. స్వామి వారి ముందు మహిళా బృందం చేసిన కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల సందర్శనార్థం ఆశీనులను చేశారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భక్తులకు కూర్మావతార విశిష్టతను వివరించారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి బుధవారం శ్రీమహావిష్ణువు అవతారాలలో రెండవ అవతారమైన కూర్మావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. "దేవతలు, రాక్షసులు మందర పర్వతాన్ని కవ్వంగా, వాసుకి అనే పామును తాడుగా చేసుకుని, అమృతానికై క్షీరసాగరాన్ని చిలుకుతున్న సమయంలో ఏ ఆధారం లేక మందరగిరి మునిగిపోగా, దేవతలు, రాక్షసుల ప్రార్థనపై శ్రీహరి కూర్మావతారాన్ని ధరించి మందర పర్వతాన్ని తన వీపున నిలుపుకుని పైకెత్తి సహాయపడ్డాడు. ఈ అవతారాన్ని దర్శించుట వలన శనిగ్రహ సంబంధమైన దోషాలు తొలగుతాయని వెల్లడించారు. అనంతరం సాయంత్రం వేళ స్వామి వారికి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించి దేవస్థాన ప్రాంగణానికి తీసుకుని వెళ్ళారు.

**-మంత్రముగ్ధులను చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు :** వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా పలు భక్తబృందాలు తమ కళాపోషణతో భక్తులను ఆకట్టుకున్నాయి. బుధవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు నిజమాబాద్‌కు చెందిన ఎస్.చిరంజీవాచార్యులు మిథిలాస్టేడియంలో శ్రీసీతారామ కళ్యాణం-హరికథను ఆలపించారు. సాయంత్రం 5 గంటల నుంచి 5.30 గంటల వరకు పాల్వంచకు చెందిన కే.భవితశ్రీ కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు. 5.30 గంటల నుంచి 6 గంటల వరకు పామర్రుకు చెందిన మార్తి లక్ష్మీశ్యామల కర్నాటక సంగీతం, 6గంటల నుంచి 6.30 గంటల వరకు భద్రాచలంకు చెందిన సీహెచ్. కొండలరావు బృందం అభినయ కూచిపూడి నాట్యాన్ని ప్రదర్శించారు.7 గంటల వరకు భద్రాచలంకు చెందిన అల్లం రమాదేవిచే భక్తి సంగీతం, 7 గంటల నుంచి 7.30 గంటల వరకు ఖమ్మంకు చెందిన నాట్యభారతి ఇన్‌స్టిట్యూట్ నుంచి ఎమ్.అర్చన కూచిపూడి నృత్యం, 7.30 నుంచి 8 గంటల వరకు వైజాగ్ సిస్టర్స్ సాయి సంతోషి, సాయి ప్రశాంతిలు భక్తి సంగీతం, 8 గంటల నుంచి 8.30 గంటల వరకు భద్రాచలంకు చెందిన వి.సాహితి అండ్ ఎస్.కీర్తిలచే నృత్యప్రదర్శన 8.30 నుంచి 9 గంటల వరకు చెన్నైకు చెందిన ఏ.నాగపద్మచే కర్ణాటక సంగీతం, 9 గంటల నుంచి 11 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన ఎమ్.భవనాదీప్తి, శ్రీదీప్తి నృత్యాలయం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యప్రదర్శన కార్యక్రమాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి.

**-నేడు వరాహావతారం :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారు గురువారం శ్రీమహావిష్ణువు అవతారాలలో మూడవ అవతారమైన వరాహావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ప్రజా సృష్టి చేద్దామనుకున్న స్వాయంభువుని, బ్రహ్మాదుల మొర విన్న నారాయణుడు నీటిలో మునిగి ఉన్న భూమిని పైకి తీయడానికి వరాహావతారాన్ని ధరించాడు. భూమిని తన కోరలతో పైకెత్తాడు. ఈ కార్యంలో ఆటంకం కలిగించిన కంటకుడైన హిరణ్యాక్షుడు అనే రాక్షసుడిని సంహరించి భూమిని రక్షించాడు. రాహుగ్రహ బాధలున్న వారు ఈ అవతారాన్ని చూడడం వలన ఆ బాధల నుంచి విముక్తులవుతారని వేదపండితుల ఉవాచ.

## జర్నలిస్టులు నూతన వరవడిని కొనసాగించాలి

**టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి**

**ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు**

**కేక్ కట్ చేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**

ఖమ్మం జనవరి 1, ప్రభాత వార్త :



కొత్త సంవత్సరంలో జర్నలిస్టులు నూతన వరవడిని కొనసాగించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. నూతన సంవత్సరం 2025 ను పురస్కరించుకొని ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు కేక్ కట్ చేసి జర్నలిస్టులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి పాల్గొని మాట్లాడారు. జర్నలిజంలో నూతన వరవడిని సృష్టిస్తూ ప్రజల మన్ననలను పొందాలని అన్నారు. ఈ కొత్త సంవత్సరంలో జర్నలిస్టులు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం వాయిస్ ఆఫ్ వర్డ్స్ స్టాఫ్ రిపోర్టర్ అర్వపల్లి నగేష్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీపాషా, శ్రీధర్ శర్మ, నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ సెక్రెటరీ కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, వంగూరి ఈశ్వరి, అంతోటి శ్రీనివాస్, మెట్రో శీలం వెంకటేశ్వరరెడ్డి, పొన్నెబోయిన పానకాలరావు, వుల్లోజి రమేష్, పులి శ్రీను, గోవింద్, ఆశయం రోసిరెడ్డి, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, మందుల వెంకటేశ్వర్లు, ఉపేందర్, సికె న్యూస్ ఉపేందర్, యాదగిరి, పి వెంకటేశ్వర్లు, స్టార్ శ్రీను, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్‌టీవోఎస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని టిఎన్జీవోస్ భవన్ భద్రాచలం నందు బుధవారం ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు, సెక్రెటరీ గగ్గురి బాలకృష్ణల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఉద్యోగస్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగస్తులకు, ప్రజలకు, ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలు ప్రభుత్వం, ఉద్యోగస్తులు సుఖశాంతులతో మెలిగి, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ నరసింహారావు, సాదిక్ పాషా, గాంధీ, రామకృష్ణ, అపర్ణ, అంజిబాబు, ప్రమోద్, విజయ్, కుమారి, రాజ్యలక్ష్మీ, అన్వర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రద్ధతో చదివితే భవిష్యత్ మీదే

**-ప్రభుత్వ ఉపాధ్యాయుడు సాంబమూర్తి**

చర్ల, జనవరి 01, ప్రభాతవార్త : శ్రద్రతో చదివితే భవిష్యత్ బాగుంటుందని సత్యనారాయణపురం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీరాముల సాంబమూర్తి అన్నారు. చర్లకు చెందిన దోమల లలిత జ్ఞాపకార్థం కుమారుడు రవికాంత్ వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ధి నిలయం కు 50 కేజీల బియ్యం వితరణతో పాటు విద్యార్థులకు భోజన వసతి, పండ్లు, స్వీట్స్ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో లలిత సోదరుడు, ఉపాధ్యాయులు సాంబమూర్తి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి విద్యార్ధి పట్టుదలతో చదివి ఉన్నత ఉన్నత స్ధితికి చేరుకోవాలని అన్నారు. క్రమపద్ధతితో చదివి తల్లితండ్రుల కళలను సాకారం చేయాలని విజ్ఞప్తి చేసారు. మారుమూల అటవీప్రాంత గ్రామాలకు చెందిన విద్యార్ధులు ఇక్కడ ఉంటూ చదువుతో పాటు క్రమ శిక్షణకు మారుపేరుగా మారడం ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో శ్రీరాముల రమేష్, వనవాసీ సహ ప్రాంత మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, వనవాసీ ప్రచండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు, నిలయ కమిటీ సభ్యులు జవ్వాది మురళీకృష్ణ, గోగికార్ రాంలక్ష్మణ్, పోలిన రమాదేవి, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, లవన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



## నెహ్రూ కప్ లో సూపర్ స్ట్రైకర్స్,కొత్తపేట లెవెన్, వైఎంసీసీ జట్ల విజయం

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడామైదానంలో తాళ్లూరి భారతీదేవి స్మారక 29 వ నెహ్రూ క్రికెట్ కప్ లో నాలుగవ రోజు పోటీలు ఆసక్తికరంగా జరిగాయి. ఉదయం జరిగిన మ్యాచ్లో సూపర్ స్ట్రైకర్స్ జట్టుపై కేఎన్ఆర్ జట్టు 6 వికెట్ల తేడాతో గెలిచింది. ఈ జట్టులోని ఆర్యన్ 34 పరుగులు సాధించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుని అందుకున్నాడు. మధ్యాహ్నం జరిగిన రెండవ మ్యాచ్లో చర్ల బ్లూ స్టార్స్ జట్టుపై కొత్తపేట జట్టు విజయం సాధించింది.ఈ జట్టులోని దీపక్ మూడు వికెట్లు తీయడంతో మేన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుని దక్కించుకున్నాడు. ఈ అవార్డుని టి ఎన్ జి ఓ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు, కార్యదర్శి గగోరి బాలకృష్ణ, ట్రెజరర్ పగిడి నరసింహారావు, కే.ఆంజనేయులు అందజేశారు. సాయంత్రం జరిగిన మూడవ మ్యాచ్లో ఆర్ సి సి పాల్వంచ జట్టుపై వైఎంసిసి ఇల్లందు జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నాలుగు వికెట్లు తీసిన వైఎంసిసి ఇల్లందు జట్టు బౌలర్ కౌశిక్ ఎంపిక అయ్యాడు. ఈ అవార్డును బ్రిలియంట్ స్కూల్( సారపాక) విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బి.నాగేశ్వరరావు (బీఎన్ఆర్) అందించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, ఉపాధ్యక్షులు గుమ్ములూరి శ్రీనివాస్, సెక్రటరీ సలీం, కోశాధికారి కుంచాల సదానందం, కమిటీ సభ్యులు పూనెం ప్రదీప్ కుమార్, ఉదయ్ పాల్గొన్నారు.

## కంప్యూటర్‌ల కొనుగోలుకై టెండర్లు ఆహ్వానం

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో గల ఆశ్రమ పాఠశాలలకు (75) కంప్యూటర్లను కొనుగోలు చేయుటకు స్వల్పకాలిక టెండర్లు కోరుచున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల టెండర్దారులు షార్ట్ టెండర్ ఫారాలను డిడి (టి డబ్ల్యూ) కార్యాలయం, ఐటీడీఏ భద్రాచలం నుండి తగిన రుసుము డిడి రూపంలో చెల్లించి పొందాలని ఆయన అన్నారు. ఇట్టి టెండర్ ఫారంలను ఈ నెల ఆరో తేదీ సాయంత్రం 5 గంటల వరకు సమర్పించాలని, ఈనెల 7వ తేదీన ఉదయం 11 గంటలకు ఐటీడీఏ కార్యాలయం భద్రాచలంలో టెండర్ దారుల సమక్షంలో టెండర్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలుపుతూ, పూర్తి వివరముల కొరకు గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐటీడీఏ భద్రాచలం వారి కార్యాలయం ఫోన్ నెంబర్లు 9701315526,9182861609కు ఫోన్ చేసి తెలుసుకోవాలని ఆయన కోరారు.

# తెలంగాణ భవన్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

## వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా

## మాజీ శాసనసభ్యులు సండ్ర

## కొండబాల బాణోత్ చంద్రావతి

*ఖమ్మం జనవరి 1, ప్రభాత వార్త:*

ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 2025 నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేకులు కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను అట్ట హసంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, ఉండబల్ల కోటేశ్వరరావు బానోతు చంద్రమతి తదితరులు మాట్లాడుతూ.. మాట్లాడుతూ 2025 నూతన సంవత్సరంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ నాయకత్వంలో ప్రజా పాలనపై నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేసి ప్రజల పక్షాన నిలుస్తామని తెలిపారు. కేసిఆర్ నాయకత్వంలో నూతన సంవత్సరంలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ



అఖండ విజయాన్ని సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖమర్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, మాజీ ఖమ్మం మార్కెట్ చైర్మన్ గుండాల కృష్ణ, జిల్లా నాయకులు ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జిల్లా నాయకులు కట్టా అజయ్, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, పెంట్యాల పుల్లయ్య, కను మూరి వెంకటేశ్వరరావు, రావూరి శ్రీనివాస రావు, భాషబోయిన వీరన్న, ఉన్నం బ్రహ్మయ్య, వాచపల్లి లక్ష్మారెడ్డి, బాణాల వెంకటేశ్వర్లు, రెడ్డెం వీర మోహన్ రెడ్డి, పాలెపు రామారావు, ఉద్యమకారులు డోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, కోడిరెక్క ఉమాశంకర్, బురాన్, ఆసిఫ్ పాషా, నెమలికొండ వంశీ, రాజేష్, గొట్టముక్కల శ్రీను, పార్టీ నాయకులు ముత్యాల అప్పారావు, సద్దాం షేక్, మద్దెల విజయ్, యూత్ నాయకులు బలుసు మురళీ కృష్ణ, షారుక్ తదితర జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రతి ఇంట్లో వెల్లి విరిసిన నూతన సంవత్సరం వేడుక

## భవిష్యత్తులో సవాళ్లను ఎదుర్కొందాం

## సమిష్టి కృషి వల్లే ప్రశాంత వాతావరణం

## ప్రతి ఒక్కరు ఐకమత్యంతో ముందుకు సాగాలి

## జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్

*క్రైమ్ ఖమ్మం జనవరి 1 ప్రభాత వార్త :*



జిల్లా వ్యాప్తంగా కొత్త ఉత్సాహంతో కొత్త ఏడాది కొత్త ఆశలు కొత్త కోరికలు కొత్త లక్ష్యాలు కొత్త ఆశయాలు కొత్త నిర్ణయాలు కొత్త ఉత్సాహంతో కలకాలం ఉండాలని జిల్లా పోలీసు కమిషనర్ సునీల్ దత్ ఆకాంక్షించారు నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని బుధవారం మాట్లాడుతూ మాట్లాడుతూ ఇంటింటా ఆనందాలు ఆనందోత్సవాలు ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లి విరియాలని సూచించారు ఈ ఏడాది అంతా మంచి జరగాలని కొత్త ఆశలతో ముందడుగు వేయాలని శాంతి భద్రత ల నిర్వహణలో ప్రజలు సహకరించాలని ప్రతి ఒక్కరు ఐకమత్యంగా అందుకు సాగాలని అభిప్రాయపడ్డారుఈ ఏడాది అంతా 12 నెలలు 52 వారాలు 365 రోజులు 87 60 గంటలు 52 600 నిమిషాలు 31 53 600 సెకండ్ల తో పాటు ప్రతి మానవుడు జీవితం హాయిగా ఉండాలని కోరుకుంటూ 20 25 సంవత్సరాన్ని స్వాగతించారు

# క్రీస్తు కృప క్యాలెండర్ ఆవిష్కరణ

*రఘునాథపాలెం డిసెంబర్ జనవరి 1 ప్రభాత వార్త*



ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా క్రీస్తు కృప ప్రార్థన మందిరం నందు ఆరాధన కూడిక ను నిర్వహించారు . ఈ సందర్భంగా మహాసేన పాస్టర్స్ ఫెలోషిప్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మంద సంజీవరావు మాట్లాడుతూ దేవుని కృపను బట్టి 2024 ముగింపు నూతన సంవత్సరానికి అడిగి పెట్టిన ప్రతి ఒక్కరిని దేవుడు దీవించాలని , ప్రతి ఒక్కరూ మంచి మనసు కలిగి మంచి హృదయం కలిగి జీవించాలని ప్రార్థించారు . అనంతరం క్రీస్తు కృప ప్రార్థన మందిరం వ్యవస్థాపకురాలు మంద నిరీక్షణ అమ్మ ఆధ్వర్యంలో నిరుపేదలకు నూతన వస్త్రములు , దుప్పట్లు , కేక్ కట్ చేసి మిఠాయిలు పంచటం జరిగినది. దీనిలో భాగంగా నూతన సంవత్సరం క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో క్రీస్తు కృప ప్రార్థన సంఘ సభ్యులు ఐరుకు సుశేషం, మంద పాల్, సుధాకర్, ప్రభాకర్, సిలుముల విజయ్ కుమార్ , యాతాకుల కోటేశ్వరరావు , మందశాసయ్య అన్న పోగు నరేష్, చంటి, నందు, అరవింద, భాను, నవదీప్, కుమార్ , హర్షిత్ , టి.లక్ష్మి , పూజ , శిరీష , ఎస్తేరియా , కీర్తన , వాణి , వసంత మరియు సంఘ పెద్దలు , యవనస్తులు , వృద్ధులు పాల్గొని ఆటపాటలతో నూతన సంవత్సరాన్ని విజయవంతంగా జరుపుకున్నారు .

# మంత్రి తుమ్మలను కలిసిన కార్పొరేటర్ రాపర్తి శరత్

*ఖమ్మం కార్పొరేషన్ జనవరి 1, ప్రభాత వార్త :*

రాష్ట్ర వ్యవసాయ శాఖ, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను ఖమ్మం నగరంలోని 50 డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం నూతన సంవత్సరం పురస్కరించుకొని మంత్రి తన క్యాంపు కార్యాలయంలో ఉండగా కార్పొరేటర్ మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మేయర్ పూనుకొల్లు నీరజను కూడా కార్పొరేటర్ శరత్ కలిసారు. పూలబోకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోలీస్ కమిషనర్ ఆదేశాలు కదం తొక్కిన యంత్రాంగం

## ట్రాఫిక్ నియంత్రణలో శభాష్ శ్రీనివాసులు

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో కీలకం

## మద్యం మత్తులో వాహనాల నడిపి వారిపై కట్టడి

## ఊపిరి సలపని విధుల్లో ట్రాఫిక్ సిబ్బంది

*క్రైమ్ ఖమ్మం జనవరి 1 ప్రభాత వార్త :*



జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు ఆదేశాల మేరకు ఖమ్మం నగర ట్రాఫిక్ పోలీస్ విధుల్లో కదం తొక్కారు పక్క వ్యూహం పగడ్బందీ ప్రణాళి కతో ముందస్తుగా రూపొందించిన వ్యూహం ప్రకారం రెండు రోజులుగా రాత్రింబవళ్లు విశ్రమించకుండా కృషి చేయడంతో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కీలకంగా పని చేశారు నగర ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ బాణాల శ్రీనివాసులు చాకచక్యంతో తన పరిధిలోని అధికారులు సిబ్బందిని అప్రమత్తం చేసి రోడ్డు ప్రమాదాల నివారణలో కట్టడి చేశారు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై ట్రాఫిక్ పోలీసులు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు రోడ్లపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మద్యం మత్తులో పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించి జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ యువతే లక్ష్యంగా మద్యం తనిఖీల్లోపట్టుబడిన వారికి వారి కుటుంబాల మీద ఆధారపడి జీవిస్తున్న రోడ్డు ప్రమాద నివారణ లక్ష్యం పై అవగాహన కల్పించారు ఒకరి అజాగ్రత్త వల్ల ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదం నింపుతుందని కొన్నిసార్లు అవతలివారి నిర్లక్ష్యం వల్ల కళ్ళ ముందు ప్రాణాలు పోతున్న తీరును పసిగట్టి యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దు అని సూచించారు ట్రాఫిక్ సిబ్బంది తక్కువ ఉన్నప్పటికీ నగరంలోని అన్ని డివిజన్లో కొత్త సంవత్సరంలో ఎక్కడ ఎలాంటి విషాద సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండటంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ శభాష్ శ్రీనివాసులు అనే కోణంలో జిల్లా పోలీస్ కమిషనర్ నుండి మంచి ఫలితాలు పొందారనడంలో సందేహం లేదు కంటిమీద కునుకు లేకుండా నిద్రలేని రాత్రులు గడుపు తూ ప్రతి ఇంట్లో అర్ధరాత్రి నూతన సంవత్సర సంబరాలు జరుపుకుంటున్నప్పటికీ పోలీసులు మాత్రం రోడ్లమీదనే విధుల్లో నూతన సంవత్సర సంబరాలతో తమ బాధ్యతల్ని పూర్తి చేసుకొని నెమరు వేసుకున్నారు ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్స్ జిల్లెల్లమూడి మోహన్ బాబు , కొప్పుల సాంబశివరావు , ఎస్సైలు ప్రభాకర్ వెంకన్న రవి సాగర్ కానిస్టేబుల్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించారు ఉద్యోగ బాధ్యతలు కర్తవ్య నిర్వహణలో ప్రజలు ప్రశాంతంగా జీవించే విధంగా వారి రక్షణ ధ్యేయంగా పనిచేసిన నగర ట్రాఫిక్ పోలీసులు కృషికి నిదర్శనం అని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు

# మంత్రి తుమ్మల కృషితో మండలం రూ 500 కోట్లతో అభివృద్ధి

*రఘునాథపాలెం జనవరి 1 ప్రభాత వార్త*



రాష్ట్రంలోనే రఘునాథపాలెం మండలాన్ని ముందంజలోఉంచేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు విశేష కృషి చేస్తున్నారని మాజీ మార్కెట్ కమిటీచైర్మన్ మానుకొండ రాధా కిషోర్ అన్నారు. బుధవారం నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలియజేయుటకు ఖమ్మం లోని తననివాసానికి మండల కాంగ్రెస్ నాయకులు తరలివచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి కాంగ్రెస్ కుటుంబానికితాను అండగా ఉంటానని, ఎవరు ఆందోళన చెందకుండా కాంగ్రెస్పార్టీ కోసం కృషి చేయాలని అన్నారు. ఖమ్మం నుండి గెలుపొందినతుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర మంత్రిగా మనకి అందుబాటులోఉన్నారని అన్నారు.అభివృద్ధి పనులు చేసే వ్యక్తిగా రాష్ట్రంలోపేరుపొందిన ఏకై వ్యక్తి తుమ్మల నాగేశ్వరావు అని అన్నారు. మననియోజవర్గంలో ఒకే మండలం ఉందని, ఆ మండల అభివృద్ధికిఇప్పటికే కోట్లాది రూపాయలు వచ్చిన అన్నారు. మంత్రిగాబాధ్యతలు స్వీకరించి సంవత్సరం పూర్తిందని, దీనిలోభాగంగామెడికల్ కాలేజీ, లిఫ్ట్ ఇరిగేషన్, గ్రామంలో మౌలికవసతులు కు సుమారు 500 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారనిఆయన గుర్తు చేశారు.మండలంలో తాగు, సాగునీటి కోసం రాష్ట్రప్రభుత్వాన్ని ఒప్పించి మంచుకొండ గ్రామంలో లిఫ్ట్ ఇరిగేషన్ఏర్పాటు చేయుటకు సనహాలు చేస్తున్నారని అని అన్నారు. ఈపనుల ప్రారంభోత్సవానికి సంక్రాంతి తర్వాత రాష్ట్ర ఇరిగేషన్ శాఖమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో కలిసి రావటం జరుగుతుందనిఅన్నారు. రైతులు వారి వారి పొలాల్లో పంటలు సాగు చేయుటకువీలుగా, డొంక రోడ్లను కూడా డాంబరు లేదా సిసి రోడ్లుఏర్పాటు చేయుటకు సనహాలు చేస్తున్నారని అని అన్నారు. ఈపనుల ప్రారంభోత్సవానికి సంక్రాంతి తర్వాత రాష్ట్ర ఇరిగేషన్ శాఖమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో కలిసి రావటం జరుగుతుందనిఅన్నారు. రైతులు వారి వారి పొలాల్లో పంటలు సాగు చేయుటకువీలుగా, డొంక రోడ్లును కూడా డాంబరు లేదా సిసి రోడ్లునిర్మించాలని మంత్రి తుమ్మల అధికారులకు సూచించారనిఅన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్న తుమ్మలనాగేశ్వరరావు కు ప్రతి కాంగ్రెస్ కార్యకర్తఅండగా ఉండాలనిఅన్నారు. వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రతి గ్రామంలోకాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు అందరూ సిద్ధంగా ఉండాలనిఅన్నారు. గ్రామాల్లో ఉండే కాంగ్రెస్ కార్యకర్తలు స్థానిక సమస్యలుగుర్తించాలని అన్నారు. ఆ విషయాలను మంత్రి దృష్టి తీసుకెళ్ళేవాటిని అందరం కలిసి పరిష్కరించుకుందామని అన్నారు.




# ప్రజల్లో ఉన్న సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తూ

-అగ్రగామిగా నిలుస్తున వార్త పత్రిక

-మణుగూరులో వార్త క్యాలెండర్

ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 01:*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు 2025 నూతన సంవత్సరం "వార్త" జాతీయ దిన పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ పథకాలు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ ప్రజల్లో ఉన్న సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తూ అగ్రగామిగా నిలుస్తున్న "వార్త"కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత సమాజంలో అవినీతి, అక్రమాలు నిర్భయంగా, నిష్పక్షపాతంగా, ప్రజల స్ఫూర్తితో ప్రచురిస్తూ పత్రిక విలువలు కాపాడటంలో "వార్త" దిన పత్రిక ముందుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, పినపాక స్టాఫ్ రిపోర్టర్లు పిండిగ వెంకట్, ఈరెల్లి కిషోర్‌కుమార్, అశ్వాపురం, పినపాక, బూర్గంపాడు మండలాల రిపోర్టర్లు కమటం వెంకన్న, రాధాకృష్ణ, శ్రీను, రాంబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, సామా శ్రీనివాసరెడ్డి, శీరపు గణేష్‌రెడ్డి, కూచిపూడి బాబు, గాండ్ల సురేష్, పల్లపు తిరుమలేష్, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే రేగాకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి01:*



నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా బుధవారం పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును పలువురు పార్టీ నాయకులు, పలు సంఘాల నాయకులు, అభిమానులు మణుగూరు బీఆర్ఎస్ పార్టీ ఆఫీసులో కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. పినపాక నియోజకవర్గంలో అన్ని మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, యూత్ నాయకులు కలిసి ప్రభుత్వ విప్ రేగాకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ తమ తమ రంగాల్లో విజయం సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి01:*

మణుగూరు పట్టణంలో బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిప వివరాల ప్రకారం మణుగూరు మండలం అశోక్‌నగర్ గ్రామానికి చెందిన అప్పిన వీర్రాజు(55) అనే వ్యక్తి బుధవారం సాయంత్రం పూలమార్కెట్ నుంచి సైకిల్‌పై వస్తుండగా మణుగూరు పట్టణంలోని పెట్రోల్ బంక్ సమీపంలో అతి వేగంగా లారీ వచ్చి సైకిల్‌ను వెనక నుంచి ఢీ కొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన అప్పిన వీర్రాజు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుని కొడుకు ఫిర్యాదు మేరకు మణుగూరు పోలీస్‌లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు, మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించినట్లు తెలిపారు.

## మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

*అశ్వాపురం రూరల్, జనవరి 01, ప్రభాతవార్త.*



మండల కేంద్రంలోని కాలువ బజార్ లోని షిరిడి సాయి నాధుని ఆలయంలో బుధవారం మణుగూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నలగట్ల సత్య ప్రకాష్ ఆధ్వర్యంలో, చలికి ఇబ్బంది పడుతున్న వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కాలువ బజార్ గ్రామ పెద్దలు నంబూరి వెంకన్న, ఇసంపల్లి కృష్ణ, నలగట్ల అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన రేషన్ డీలర్స్ జిల్లా అధ్యక్షుడు

*అశ్వాపురం, జనవరి 01, ప్రభాతవార్త.*

పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లును మణుగూరు లోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, రామచంద్రపురం గ్రామానికి చెందిన కొడాలి వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమీ ర్ధ రేషన్ డీలర్ కోంద్రు వంశీ పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్ల అత్యుత్సాహం

*అశ్వాపురంరూరల్, జనవరి 01, ప్రభాతవార్త.*

మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు అత్యుత్సాహం ప్రదర్శించి మండల ప్రజల ఆగ్రహావేశాలకు గురయ్యారు. దేశమాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణంతో, జనవరి ఒకటో తేదీ వరకు సంతాప దినాలు పాటించాలని, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో కేక్ కటింగ్ లు, నూతన సంవత్సర వేడుకలు జరపరాదని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ, ఎమిలీ, ఎక్స్ లెంట్ పాఠశాలల కరస్పాండెంట్లు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఇరువురు కరస్పాండెంట్లు విలేకరులు కావడం గమనార్హం.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన దోసపాటి

*అశ్వాపురం రూరల్, జనవరి 01, ప్రభాతవార్త.*



పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లును మణుగూరు లోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం శ్రీ శివ కామేశ్వరి ట్రేడర్స్ అధినేత,దోసపాటి చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు.

## దశదిన కర్మలకు హాజరైన ఎమ్మెల్యే పాయం

*పినపాక ప్రభాత వార్త, జనవరి 1.*

మండల పరిధిలోని ఉప్పాక గ్రామనికి చెందిన కాళేవారు పెద వెంకటయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. బుధవారం జరిగిన దశదిన కర్మలకు నియోజవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వెంకటయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాధం,పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

*పినపాక ప్రభాతవార్త జనవరి 1.*



మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచిన తోటి స్నేహితులు.మండల పరిధిలోని గాండ్ల బయ్యారం గ్రామానికి చెందిన యాదగిరి సాగర్ (39) అనారోగ్యంతో కొద్ది రోజుల క్రితం మృతిచెందాడు. కుటుంబ పోషణకు కూలి చేసుకుంటు జీవనం గడిపే ఇంటికి పెద్ద దిక్కు అయినా సాగర్ చనిపోవడంతో భార్య ఇద్దరు పిల్లలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిసి సాగర్ తో పాటు చదువుకున్న తన స్నేహితులు 10 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. నగదును మృతుడు సాగర్ కుటుంబ సభ్యులకు స్నేహితులైన భాస్కర్,రామకృష్ణ అందజేశారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

*అశ్వాపురం టౌన్, ప్రభాతవార్త జనవరి 01:*




భద్రాది కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మరియు పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావుని మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాతో సన్మానం చేసి,పుష్ప గుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్, ప్రధాన కార్యదర్శి మర్రి మల్లరెడ్డి,మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,జాలే రామకృష్ణారెడ్డి, కందుల కృష్ణార్జునురావు, ఈదర సత్యనారాయణ, సూది రెడ్డి గోపిరెడ్డి,ఎస్సి సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్,మేడవరపు సుధీర్, పాపారావు, చందూలాల్, రమేష్, రాము,రాజేష్, డాక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ ఎస్ ఎస్ మతోన్మాదుల దాడిని ఖండించండి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

హైదరాబాదు బుక్ ఫెయిర్ లో వీక్షణం బుక్ స్టాల్ మీద ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు దౌర్జన్యం చేసి ప్రముఖ రచయిత వీక్షణం పత్రిక ఎడిటర్ ఎస్.వేణుగోపాల్ పై దౌర్జన్యం చేయడాన్ని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖండిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు అన్నారు. బుధవారం ఇల్లెందు న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఇల్లందు మండల, పట్టణ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ నాయకులు ఎం.డి.రాసుద్దిన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మధు పాల్గొని మాట్లాడుతూ దేశంలో మతోన్మాదం జడలు విప్పి నాట్యం చేస్తుందని మోడీ అనుచర శక్తులు ప్రజల పౌర హక్కులను స్వేచ్ఛను హరించి వేస్తున్నాయని విమర్శించారు. ఏమి తినాలో ఏమి చేయాలో ఏమి మాట్లాడాలో ఏమి చదవాలో అనే ప్రతి అంశం మీద మతోన్మాద ఆధిపత్యాన్ని చెలాయించడం అత్యంత దుర్మార్గమైనదని అన్నారు. హిందుత్వ మతోన్మాద శక్తులు పెట్రేగిపోవడానికి ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా అనుసరిస్తున్న కాషాయికరణ విధానాలే కారణమని ఆయన వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దళితుడు అయినందున ఆయనపై దౌర్జన్యం చేసి మాలలో ఉన్న విద్యార్థుల కాళ్లు పట్టించిన మూర్ఖపు చేష్టలు ఇందులో భాగమన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై హోంమంత్రి అమిత్ షా చేసిన తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా నిరసన జరుగుతున్న హోం మంత్రి క్షమాపణ చెప్పించడం గాని కేంద్ర క్యాబినెట్ నుంచి భర్తరఫ్ చేయటం గాని చేయకుండా ప్రధాని మోడీ ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. పౌర హక్కులపై, పత్రికలపై, ప్రజాస్వామిక హక్కులపై మతోన్మాద శక్తులతో సాగిస్తున్న దాడులను వ్యతిరేకించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు జడ సీతారామయ్య, జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు ఇల్లందు మండల, పట్టణ నాయకులు పొడుగు నరసింహారావు, కొక్కుసారంగపాణి, మోకాళ్ళ రమేష్, తోడేటి నాగేశ్వరరావు, సూర్ణపాక నాగేశ్వరరావు, గూళ్ల సదయ్య, తేజవత్ లాలు, ఎస్.శ్రీను, టియుఎం చారి, వాంకుడోత్ శ్రీను, మూడు మాలు, జోగ కృష్ణ, వాంకుడోత్ మోతీలాల్, రావూరి ఉపేందర్ రావు, రామిశెట్టి నరసింహారావు, పల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## న్యాయవాదులు సేవ దృక్పథం కలిగి ఉండాలి

ఇల్లందు టౌన్, ప్రభాతవార్త :



పట్టణ సీనియర్ నోటరీ న్యాయవాది దంతాల ఆనంద్ ఆధ్వర్యంలో ప్రింట్ చేయించిన న్యాయవాదుల, కోర్టు కానిస్టేబుల్స్, డివిజన్ పోలీస్ అధికారులు, ప్రభుత్వ అధికారుల సెల్ ఫోన్ నెంబర్లు గల టెలిఫోన్ డైరెక్టర్ ని బుధవారం ఇల్లందు జూనియర్ సివిల్ జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ న్యాయవాదులు సేవా దృక్పథం కలిగి పట్టణ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా దంతాల ఆనంద్ ఇట్టి కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషకరమని, మున్ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. న్యాయవాదులు, కోర్టు కానిస్టేబుల్స్, కోర్టు సిబ్బంది, కక్ష దారులకు ఉపయోగపడే సమాచారంతో టెలిఫోన్ డైరెక్టర్ ని రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి టి. ఇందిరా, ఎన్. మల్లికార్జున రావు, పెద్దూరి నర్సయ్య, ఉమామహేశ్వరరావు, కే. సుధాకర్, సుడిగాలి నరసయ్య, ఎం. సత్య ప్రకాష్, టి. మహేష్, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన మడత దంపతులు



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త :

రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, ఐ అండ్ పి ఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మడత వెంకట్ గౌడ్ దంపతులు నూతన సంవత్సరం సందర్భంగా హైదరాబాద్ మినిస్టర్స్ క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. మడత వెంకట్ గౌడ్ దంపతులు మంత్రి పొంగులేటిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.

## చర్చిలో నూతన సంవత్సర వేడుకలు



టేకులపల్లి , ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని పలు చర్చిలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. పెంతే కోస్తూ చర్చిలో , సులానగర్లో గల ఆర్.సి.యం చర్చిలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో జరిగిన వేడుకల్లో పాస్టర్ జి రాజు, రామ్ చందర్ లు, రెవరెండ్ ఫాదర్ తాళ్ల సుధాకర్ ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో పెంతుకోస్తు చర్చి సభ్యులు చింత కనకరాజు, చింతా నరేష్, చింతా కోటేష్, చింత శ్రీరాములు, ఈసం రాధాకృష్ణ, వాసం భద్రయ్య, వాసం నరేందర్, కంగాల రాంబాబు, కంగాల వెంకటేశ్వర్లు, యువరాజు, మదర్, శ్యాం కుమార్, సోనెమ్మ, దేవమ్మ, అరుణ, మనీ, విజయశాంతి, భారతి, నీల, లూదియా, అవనిజ, సంధ్య కళావతి, అవంతిక, ఆర్సిఎం చర్చ్ సభ్యులు ఉండేటి ప్రసాద్, అంతోటి నాగేశ్వరరావు, ఉండేటి బసవయ్య, కొప్పుల ఫ్రాన్సిస్, కర్లపూడి సామ్యేల్, చింతమల్ల రాములు, కర్లపూడి బాబురావు, చింతమల్ల రాజు, అంతోటి రాకేష్ , వీరస్వామి, దామల్ల శశి, మెట్టు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి డిక్లరేషన్‌ను అమలు చేయాలి

చౌటుప్పల్, జనవరి 1 ప్రభాతవార్త

గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డిలో ప్రకటించిన బిసి డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని పలువురు బిసి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపు మేరకు బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 3న హైద్రాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద చేపట్టిన మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ రూపొందించిన వాల్ పోస్టర్లను బుధవారం వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆవిష్కరించారు. అధిక సంఖ్యలో బిసిలు తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నం బాలరాజు, ముప్పిడి శ్రీనివాస్‌గౌడ్, సిద్ధగోని శ్రీనివాస్‌గౌడ్, సుర్వి యాదయ్యగౌడ్, లింగస్వామి, వినోద్, కారింగ రాములు, మర్రి మహేందర్, గంగదేవి రమేష్‌బాబు, నారి బాలరాజు, కవిత, నర్సింహా తదితరులున్నారు.

## కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో ఆనందం నింపాలి



టేకులపల్లి, ప్రభాతవార్త:

నూతన సంవత్సరంలో ప్రజల సమస్యలు పరిష్కారమై సకల జనుల జీవితాల్లో ఆనందాలు నిండాలని బేతంపూడి సొసైటీ అధ్యక్షుడు లక్కినేని సురేందర్రావు ఆకాంక్షించారు. మంగళవారం తన స్వగృహంలో మండల టిఆర్ఎస్ నాయకులు, బేతంపూడి సొసైటీ సిబ్బంది లు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేయించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా బేతంపూడి సొసైటీ అధ్యక్షులు లక్కినేని సురేందర్ రావు మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో మండల ప్రజల సమస్యలన్నీ పరిష్కారమై వారంతా సుఖసంతోషాలతో ఉండాలన్నారు. రైతులు పాడి పంటలు సమృద్ధిగా పండాలని, నిరుద్యోగుల జీవితాలు బాగుపడాలని, అణగారిన వర్గాల్లో వెలుగులు నింపాలని, వారంతా ఆర్థికంగా అభివృద్ధిలోకి రావాలని కోరుకున్నారు. ఈ వేడుకల్లో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మెర వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి బోడ బాలునాయక్, మాజీ ఎంపీటీసీ భూక్య బాలకృష్ణ, బేతంపూడి సొసైటీ సిబ్బంది సీఈవో ప్రేమ చారి, సిబ్బంది వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారిస్ మెడిటేషన్ సెంటర్‌లో క్యాలెండర్ ఆవిష్కరణ

చౌటుప్పల్, జనవరి 1 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని బిసి కాలనీలోని బ్రహ్మకుమారీస్ మెడిటేషన్ సెంటర్‌లో విలువలతో కూడిన నూతన సం.ర క్యాలెండర్, డైరీలను స్వర్ణలత బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, సూర్యనారాయణ, ముత్యాలు, లక్ష్మీపతి, అరవింద్, యాదగిరి, కృష్ణవేణి, శ్రీనివాస్ తదితరులున్నారు.

## హమాలీ కార్మికుల రేట్ల ఒప్పంద జిఓను వెంటనే విడుదల చేయాలి : పల్లె శేఖర్‌రెడ్డి

చౌటుప్పల్, జనవరి 1 ప్రభాతవార్త

సివిల్ సప్లై కార్మికుల పెంచిన రేట్ల జిఓను వెంటనే విడుదల చేయాలని సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సివిల్ సప్లై గోదాం ముందు సివిల్ సప్లై హమాలీ కార్మికులు చేపట్టిన నిరవదిక దీక్షా శిబిరాన్ని బుధవారం ప్రారంభించారు. 2024 ఆగస్టు నెలలో సివిల్ సప్లై హమాలీలు రాష్ట్ర కమిషనర్‌తో కుదుర్చుకున్న రేట్ల ఒప్పంద జిఓను విడుదల చేయడంలో జాప్యం చేస్తున్నారని, తక్షణం జిఓను విడుదల చేయాలని, అదే విధంగా క్వింటాకు రూ.26 నుంచి రూ.29 పెరిగిన ధరలను 2024 నుంచి అమలు చేస్తూ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు, స్వీపర్లకు రూ.10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, ప్రతి ఏడాది బోనస్ ప్రకటించాలన్నారు.

# ఘనంగా "మన వేదిక" సొసైటీ ఆత్మీయ కలయిక





*దమ్మపేట, జనవరి 1 ప్రభాతవార్త:*

మన వేదిక సొసైటీ ఆత్మీయ కలయిక బుధవారం ఘనంగా జరిగింది. మండలంలోని నెమలిపేటలో కొందరు చిరు వ్యాపారస్థులు కలిసి "మన వేదిక" అనే ఒక సొసైటీని 2022లో స్థాపించడం జరిగింది. అప్పటి నుండి ప్రతీ ఏడాది సొసైటీ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తూ వస్తుంది. ఈ నేపథ్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో సొసైటీ సభ్యుల స్నేహితులు, బంధువులు పాల్గొనగా సొసైటీ యొక్క విధి విధానాలను వివరించారు. ఈ సొసైటీలో సభ్యులు ప్రతీనెల సభ్యత్వ రుసుం రూ.250 కట్టుకుంటూ వచ్చిన నగదును సొసైటీలోని సభ్యుల యొక్క ఉపాధి అవకాశాలకు, వ్యాపార అభివృద్ధికి, పిల్లల చదువుల కొరకు, చిన్నపాటి షాపులు పెట్టుటకు, అత్యవసర ఆసుపత్రి ఖర్చులకు దాదాపు రూ.50వేల వరకూ నగదు సహాయం చేస్తారు. అనంతరం వారి వద్ద వాయిదాల పద్ధతిలో తిరిగి కట్టించుకుంటారు. ప్రస్తుతం సొసైటీ మూలధనం రూ.3లక్షలకు చేరిందని ప్రస్తుతం 34 మంది సభ్యులం ఉన్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు ఎవరైనా మన వేదిక సొసైటీలో చేరవచ్చని ఈ సందర్భంగా తెలిపారు. సొసైటీ ద్వారా సభ్యులకు ఆర్థిక సహకారమే కాకుండా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అంతే కాకుండా ప్రతీ ఏడాది మన వేదిక సభ్యులకు ప్రోత్సాహక బహుమతి జ్ఞాపికగా ప్రధానం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా చిలకబత్తుల సత్యనారాయణ, పానుగంటి లక్ష్మణ్ గౌడ్‌లు హాజరు కాగా ఈ కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపకులు కొప్పుల వెంకట రమణారావు, ఆరేపల్లి మహాలక్ష్మి, చిలకబత్తుల ప్రశాంత్, దాసరి సునీల్, ఈడా ఏసులక్ష్మి, కొప్పుల వరలక్ష్మి, కుంజా కృష్ణవేణి, వినోద్, నాగవల్లి, సుమన్, ఈడా మాధవి, పద్మ, భూలక్ష్మి, దేవి, కాచంన, సోమేశ్వరరావు, దాసరి భాగ్యలక్ష్మి, మహేష్, సాంబశివరావు, లక్ష్మణరావు, కట్టా ప్రసాద్, సూరి, శివ, రామేశ్వరావు, నర్మద తదితరులు పాల్గొన్నారు.



# అశ్వారావుపేట వార్త

**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



*దమ్మపేట, ఏజెన్సీ, జనవరి 1 ప్రభాతవార్త*

:మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చిరినేని వెంకయ్య ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అడపా రాంబాబు పాల్గొని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలంటూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దార రంగారావు ,కనపర్తి ధర్మారావు, చేతుకూరి ప్రసాద్, మడిపల్లి వెంకటేశ్వరరావు, కందుల సుబ్బారావు, కాసాగాని రవికుమార్, పాలడుగు లాజర్, పానుగంటి పుల్లయ్య, తనగాల తిరుపతిరావు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఎపి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి తుమ్మల

*దమ్మపేట, జనవరి 1 ప్రభాతవార్త:*



తిరుమల తరుపతి దేవస్థాన దర్శనం విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విన్నపాన్ని అమలయ్యేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎపి ప్రభుత్వానికి బుధవారం ఓ ప్రకటనలో ప్రతే ్యక ధన్యవాదాలు తెలిపారు. తిరుమల తిరుపతి దర్శన అవకాశం తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సిఫార్సు లేఖలు అనుమతించడం సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ సందర్భంగా ఎపి ప్రభుత్వానికి, టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, పాలక మండలి సభ్యులకు తుమ్మల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి

*దమ్మపేట, ఏజెన్సీ, జనవరి 1 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని ఎర్రన్నపేట గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్టు ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. వారి వద్ద నుంచి మూడు ద్విచక్ర వాహనాలను పేక ముక్కలను రూ :10,590 / నగదు స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. పేకాట, కోడి పందాలు నిర్వహిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



*తల్లాడ, జనవరి 01, ప్రభాతవార్త*

సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్‌ను తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు దుండేటి వీరారెడ్డి, గంగదేవిపాడు సొసైటి ఛైర్మన్ తూము వీరభద్రరావు, గణేశుల రవి, దీవెల బాబు తదితరులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, అయినాల నరసింహారావుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు.

## ఎంఎల్ఎ చేతులమీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ



*దమ్మపేట-ప్రభాతవార్త*

అశ్వారావుపేట ఎంఎల్ఎ జారె ఆదినారాయణ చేతులమీదుగా వార్త దినపత్రిక 2025 క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. బుధవారం గండుగులపల్లిలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.,ఈ పత్రిక స్థాపన నాటి పరిస్థితులను సింహావలోకనం చేశారు. ఆనాడు 1995లో ఓ నిష్పక్షపాత దినపత్రిక సమాజానికి అనివార్యమైనప్పుడు ఇది ఉద్భవించిందని కొన్నియాడారు. అప్పటిపుంచీ ఇప్పుడిదాకా ఎన్నెన్నో సంచలనాలకు ఆలవాలమైందని జారె అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎవరికివారు ముందుగా సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలనే ఆతృతకారణంగా జర్నలిజపు విలువలకు కొంత విఘాతం ఏర్పడుతున్నదని నొచ్చుకున్నారు. వార్తని



ఎంత తొందరగా ఇవ్వగలిగామని కాకుండా ఇచ్చే వార్తలో ఎంత విశ్వసనీయత ఉన్నదనే కోణంలో జర్నలిస్టులు అడుగులు వేయాలని ఆదినారాయణ సూచించారు. వార్త దినపత్రిక మరిన్ని విజయాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ఇందులో పనిచేస్తున్న వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలందించారు. ఆవిష్కరణ కార్యక్రమంలో సీనియర్ రాజకీయ నాయకులు సుంకవల్లి వీరభద్రరావు, అశ్వారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మారాంబాబు, పిఆర్‌డిఇఇ శ్రీధర్, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## దిబ్బగూడెం చర్చిలో నూతన సంవత్సర వేడుకలు



*అశ్వారావుపేట రూరల్, జనవరి 1 ప్రభాతవార్త*

మండల పరిధిలోని మల్లాయిగూడెం పంచాయతీలో గల దిబ్బగూడెంలో గల సియోన్‌ప్రార్థనా మందిరంలో 2025 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం రాత్రి నుండి బుధవారం వరకూ ప్రార్థనా మందిరంలో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ క్రమంలో దేవునియందు భక్తిప్రపక్తులతో మత పెద్దల ఆధ్వర్యంలో ఆరాధనలు చేయడం, కేక్ కట్‌చేయడం జరిగింది. దేవుని గీతాలు ఆలాపన, పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్లిగూడెం, దిబ్బగూడెం, రామన్నగూడెం చెందిన సంఘస్థులు పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాయిగూడెం పాస్టర్‌లు సియోన్ కుమార్, నెహ్రూ, కీర్తిబాబు, ప్రసాద్, కిషోర్, రమేష్, డేవిడ్, క్రిస్టఫర్, సల్మాన్ రాజ్, సురేష్, షాలేము రాజు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు

*కామేపల్లి, జనవరి 1 ప్రభాతవార్త:*

ఖమ్మంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డిని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నూనత ఏడాదిలో ప్రతి ఒక్కరి స్వప్నం సహకారం కావాలని, యువత, మహిళలు, రైతులు, నిరుద్యోగుల జీవితాల్లో కొత్త వెలుగులు రావాలని ఆకాంక్షించారు.ఖమ్మం జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా అన్ని రంగాలలో ముఖ్యంగా అభివృద్ధిలో నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరికి మంచి జరగాలని, సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన అన్నారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో కేక్ కట్ చేసి గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను శాలువాతో సత్కరించారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# రోడ్డు ప్రమాదాలకు 90% మానవ తప్పిదాలే కారణం

**వైరా మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్**

**ప్రాణాలను కాపాడుకోండి...ఎదుటివారి ప్రాణాలను కాపాడండి**

**వైరాలో రోడ్డు భద్రత మాసోత్సవాలను ప్రారంభించిన వైరా ఎంవిఐ వరప్రసాద్**




*వైరా, జనవరి01,ప్రభాతవార్త:*

ప్రపంచంలో ఎక్కడైనా ప్రమాదం జరిగిన 90% మానవ తప్పిదాల వలనే జరుగుతాయని వైరా మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ ఏ.వరప్రసాద్ అన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా వైరా రవాణాశాఖ కార్యాలయంలో రోడ్డు భద్రత మహోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రయాణాలు చేసేటప్పుడు కచ్చితంగా జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు డ్రైవర్‌తో పాటు వెనక కూర్చొన్న వ్యక్తి కూడా హెల్మెట్ ఎంతో అవసరమన్నారు. కారులో వెళ్లేటపునపడు తప్పకుడా సీట్‌బెల్టును వాడాలన్నారు. ముఖ్యంగా మద్యం సేవించినప్పుడు ఏ మాత్రం కూడా వాహనాల జోలికి వెళ్లకూడదన్నారు. మద్యం మానవుల్లోని నరాల్లోకి వెళ్లి నిద్రావస్థకు వెళతామని, అలాంటప్పుడు నిద్రతో పాటు వాహనాలు వెలుగులు డబుల్‌గా కనిపించడంతో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా రోడ్డుప్రక్కన ఉన్న సిగ్నల్‌ను వాటి విలువలను తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సిగ్నల్ సూచిక బోర్డుల ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చన్నారు. మూల మలుపుల వద్ద ఓవర్‌టేక్ చేయవద్దని పూర్తిగా ఎడమవైపు వెళ్లాలని సూచించారు. అదేవిధంగా ఎప్పుడైనా ప్రమాదాలు జరిగి ఎవరైనా ప్రాణాపాయం స్థితిలో ఉంటే వారికి వెంటనే ప్రథమ చికిత్సతోపాటు 108,101,104లకు సమాచారం అందించి వారి ప్రాణాలను కాపాడిన వారమవుతామన్నారు. ఇవి గమనించి మన ప్రాణాలతో పాటు ఎదుట వచ్చే వారి ప్రాణాలను కాపాడటానికి సహకరించాలని అన్నారు. ఈ సూచనలపై వాహనదారులు అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికిల్‌ఇన్స్పెక్టర్ కార్యాలయ సిబ్బంది, వాహన డ్రైవర్లు, లారీ ఓనర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏసు మందిరంలో నూతన సంవత్సర వేడుకలు



*కారేపల్లి జనవరి 1 ప్రభాతవార్త*

సింగరేణి మండలం మాదారం గ్రామంలో గల ప్రభు యేసు ప్రార్ధన మందిరం నందు పాస్టర్ పురుషోత్తం చౌదరి ఆదర్శములో నూతన సంవత్సర వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. పాస్టర్ ఫెలోషిప్ నాయకులు తన్నీరు మధుసూదన్ రావు ముఖ్య ప్రసంగీకులు సందీప్ పాస్టర్ కొత్తగూడెం ఖమ్మం సి వి కే హాస్పటల్ విజయ్ కుమార్ స్నేహ డాక్టర్ ప్రసాద్ బృందమునూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభు ఏసు బోధనలు నేటి యువతకు మార్గదర్శకాలుగా ఉన్నాయన్నారు. ప్రతినిత్యం మనం నిర్వహించే ప్రతి పనిలోనూ ప్రభు యేసు రక్షకుడుగా ఉంటాడన్నారు. ప్రేమ దయా కరుణ నీతి నిజాయితీలే మన భవిష్యత్తుకు రాజ మార్గాలు లాగా ఉంటాయని ప్రభు బోధనలే మనకు తెలియజేస్తున్నాయన్నారు. నూతన సంవత్సరం అందరు కూడా సుఖ సంతోషాలతో ఉండాలని 2024 సంవత్సరంలో దేవుడు కాపాడి మంచి ఆరోగ్యం ఇచ్చారని 2025 సంవత్సరంలో యేసుక్రీస్తు దీవెనలు ఉండాలని రాష్ట్ర ప్రజలకు జిల్లామండ ప్రజలను దేవుని యొక్క దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలకు మండలంలో పలు ప్రాంతాల నుండి మహిళలు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలోవెంకటేశ్వరరావు సక్రు నాయక్ బాలాజీ సురేందర్ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గోశాలకు సామాగ్రి అందజేత




*వైరా, జనవరి01,ప్రభాతవార్త:*

వైరాలోని వేద పాఠశాలలో ఉన్న గోశాలకు లయన్స్‌క్లబ్ వైరా చార్టర్ మెంబర్ చింతనిప్పు వెంకటయ్య, అరుణ దంపతులు గోశాలకు కావాల్సిన సామాగ్రిన బుధవారం లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అందించారు. అనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వేద పాఠశాల కావాల్సిన మైక్‌సెట్‌ను కూడా అందిస్తానని, ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం వేద పాఠశాల పండితులు చింతనిప్పు వెంకటయ్య, అరుణ దంపతులను గోత్రనామాలతో పూజలు నిర్వహించి ఆయురారోగ్యాలతో నిండా నూరేళ్ల చల్లగా ఉండాలని దీవించారు. అనంతరం వేద పాఠశాల నందు ఈ రోజు పుట్టినరోజు జరుపుకున్న తెల్లాకుల సందీప్, శైలజ దంపతులను వేద పండితులు మంత్రాచరణతో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు, సెక్రటరీ అబ్బూరి రమేష్, కోశాధికారి మరికంటి రాంగోపాల్, లయన్స్ సభ్యులు చింతోజు నాగేశ్వరరావు, సీత కన్యదార హనుమాయమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వేద పాఠశాల నందు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించి సభ్యుల గోత్రనామాలతో పూజలు నిర్వహించారు.

## ఎమ్మెల్సీకి బిఆర్ఎస్ శ్రేణుల శుభాకాంక్షలు




*కారేపల్లి, జనవరి1 ప్రభాతవార్త*

జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాత మధుసూదన్ ను సింగరేణి మండల బిఆర్ఎస్ శ్రేణులు మంగళవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా మధుసూదన్ మండల స్థితిగతులు, పలు అంశాల గురించి నాయకులతో చర్చించి, భవిష్యత్తు మనదే ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించినట్లు మండల నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సొసైటీ వైస్ చైర్మన్ ధారావత్ మంగీలాల్, నాయకులు ఎస్కే గౌసుద్దీన్, అడప పుల్లారావు, తెల్లగొర్ల రామారావు, ఖలిలుల్లా ఖాన్, బానోతు రాందాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# దిష్టి పేరుతో పంట పొలాల్లో మహిళల అసభ్యపోస్టర్లు...!

**ఆరోడ్డున వెళ్లాలంటే మహిళలు తల ఎత్తుకో లేని దుస్థితి ..**





*కొణిజర్ల జనవరి 01 (ప్రభాత వార్త :*

నేటి సమాజపు ప్రపంచం ఆధునికత పేరుతో నూతన వరవడి సృష్టించుకుంటూ ఆయా దేశాలు అభివృద్ధిపయనం కొనసాగిస్తున్నా కూడా అట్టి ఆధునికత ముసుగులో కొందరు ప్రబుద్దులు చేసే దుస్సాంప్రదాయపనులు చుస్తే ఈ దేశ సమాజం తల దించుకునేలా చేస్తున్న ఘటనలు కోకొల్లలుగా నిత్య చూస్తూ వింటూ ఉండడం పరిపాటిగా మారిందనే చెప్పవచ్చు .సహజంగా రైతులు తమ పంట పొలాల్లో గ్రహణం పేరుతో,దిష్టి పేరుతో ఓ కుండకు సున్నం అద్ది ఆయా పంట చేను మధ్యలో కర్రకు తగిలించడం అనాదిగా వస్తున్న సంప్రదాయం తెలిసిందే ఐనా ఎవరు కూడా తప్పు పట్టనిది.. కానీ అటువంటి రితిని పోలిన తంతు కొణిజర్ల మండలం చిన్నమునగాల, పెద్దమునగాల, పల్లిపాడు, తదితర గ్రామాలలో కొందరు ప్రబుద్దులు అదే దిష్టి పేరుతో ఓ ఫ్లెక్సీపై మహిళలు లో దుస్తులలో ఉన్న న్యూడ్ ఫోటోలు డిజైన్ చేపించి మరీ ఆయా మిర్చి తోటల్లో ఏర్పాటు చేస్తుండడం మరీ దౌర్భాగ్యపు గమనం . ఐనా అది చూస్తున్న కొందరు దుర్బుద్దులు బలే అని అనుకోవడడం కూడా కొసమెరుపు .. కానీ అటువంటి మహిళల వికృత ఫ్లెక్సీ ఫోటోలు దర్శనమిస్తుండగా ఆ ప్రక్క రోడ్డున వెళ్తున్న మహిళలు ఇదేం పాడుప్రవృత్తని తల వంచుకుని వెళ్లాల్సి వస్తోంది. నేటిసమాజంలో మహిళలపై కొందరి అసభ్య ప్రవృత్తి ఇంత దిగజారిందా అనే చర్చ జరుగుతోంది. ఇటువంటి దుస్తులు వేసుకొని సాంప్రదాయాలను తొక్కేసి అంగాంగ ప్రదర్శననిస్తున్న భామలు ఈ సమాజానికి మహిళ లోకానికి ఏం చెప్పదలుచుకున్నారు... గ్లామర్ కోసం డబ్బు సంపాదన కోసం వారు తెగబడితే తెగబడవచ్చు గాక పచ్చని పల్లెల్లో స్వచ్ఛమైన మనసులు కలిగిన రైతు కుటుంబాల్లోని కొందరు వీరి ఫోటోలు ప్రదర్శించాలని ఆలోచన రావడం దాన్ని నిస్సిగ్గుగా అమలు చేయడం చర్చనీయాంశంగా మారింది. అనేకమంది మహిళలు ఈ ఫ్లెక్సీలు చూసి తలదించుకునే నడవాల్సిన పరిస్థితి రావడం దారుణం.

## రాముకు సన్మానం

*కారేపల్లి,జనవరి 01( ప్రభాతవార్త)*

సింగరేణి మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన బాదావత్ రాముకు అయ్యప్ప మాలదారులు మంగళవారం మకర జ్యోతి అయ్యప్ప స్వాముల పీఠం వద్ద రాముకు శాలువా కప్పి సత్కరించారు. విలువలతో కూడిన నవ సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని అన్నారు. ఫోర్త్ ఎస్టేట్ సేవలు అభినందనీయమని అన్నారు. ప్రెస్ క్లబ్ కు ఎన్నిక కాబడిన సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొడుగు శ్రీను, కేశగాని బాలకృష్ణ, కొమరయ్య, జంగ వెంకటేశ్వర్లు, మేకల సతీష్, భూక్య అనిల్ కుమార్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ఎస్పీను కలిసి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు



**కల్లూరు, జనవరి 01, (ప్రభాతవార్త**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కల్లూరు ఎస్పై హరితను కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు కలిసి నూతన సంవత్సం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏనుగు సత్యంబాబు, పెద్దబోయిన శ్రీనివాసరావు, రాజబోయిన శ్రీను, తోట సుబ్బారావు, కంభంపాటి పుల్లాచారి, తండు రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పైకు ధన్యవాదాలు తెలిపిన కల్లూరు మండల ప్రజలు



**కల్లూరు, జనవరి 01, (ప్రభాతవార్త**

నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు ఇబ్బందులు జరగకుండా పోలీస్ బృందంతో ప్రత్యేక చర్యలు తీసుకుని, కల్లూరు మండల ప్రజలలో, నూతన సంవత్సరంలో సెలబ్రేషన్స్, అవాంఛనీయా సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్న కల్లూరు ఎస్పై హరితకు కల్లూరు మండల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆలయ కమిటీ చైర్మన్ గా "వందనపు "



**సత్తుపల్లి జనవరి 1 (ప్రభాత వార్త**

సత్తుపల్లి పట్టణంలో ద్వారకాపురి ఏడవ వీధిలో నూతనంగా నిర్మితమవుతున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్ఠ మహోత్సవ కమిటీ చైర్మన్గా అనుభవజ్ఞులు ప్రముఖ వ్యాపారవేత్త వందనపు సత్యనారాయణను బుధవారం ట్రస్ట్ బాధ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బుధవారం ఆలయ ట్రస్ట్ సభ్యులంతా అత్యవసరసమావేశమై ఫిబ్రవరి నెలలో జరగనున్న స్వామివారి ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు నూతన కమిటీ చైర్మన్గా ఎన్నికైన వందనపు సత్యనారాయణ ఆధ్వర్యంలో చరవేగంగా జరుగుతాయని ట్రస్టు బాధ్యులందరూ చర్చించి ఏకాగ్రహంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం చైర్మన్గా ఎన్నికై న వందనపు సత్యనారాయణ మాట్లాడుతూ ముందుగా దేవాలయ వ్యవస్థాపకులు శ్రీ రాగాల చంద్రారెడ్డి సత్యవతి దంపతులను అభినందిస్తూ దేవాలయ ప్రతిష్ఠా కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి నాకు ఇచ్చిన అనుగ్రహంగా భావిస్తూ ట్రస్టు సభ్యులందరితో కలిసి స్వామివారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం ఏ లోటు లేకుండా జరుపుదామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్, ఆలయ శాశ్వత చైర్మన్ రాగాల చంద్రారెడ్డి దేవాలయ నిర్మాణ పర్యవేక్షకులు ద్రోణంరాజు మల్లికార్జున శర్మ, కోశాధికారి రాగాల రమేష్ రెడ్డి సహాయ కార్యదర్శి ఇస్లావత్ వెంకటేశ్వరరావు మరియు ట్రస్ట్ సభ్యులు పాల్గొని వందనపు సత్యనారాయణని స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్య అన్నదాలు

**చౌటుప్పల్, జనవరి 1 (ప్రభాతవార్త**

చౌటుప్పల్లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం గుండెబోయిన వెంకటేశం గురుస్వామి-లావణ్య, నిమ్మల నరసింహ-అండాలు దంపతులు సంయుక్తంగా అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, ఆలయ ఉపాధ్యక్షులు తుర్పాటి శంకర్, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు, గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, అంతటి రాము, అలుగుబెల్లి అనిల్‌కుమార్, సుక్క రాంచరణ్, తుర్పాటి గోపీచందర్ తదితరులున్నారు.

## అయ్యప్ప దేవాలయంలో మున్సిపల్ చైర్మన్ దంపతులు ప్రత్యేక పూజలు



**సత్తుపల్లి జనవరి 1 (ప్రభాతవార్త**

సత్తుపల్లి పట్టణంలోనిజేవీఆర్ పార్కు ఎదురుగా ఏం చేసియున్న శ్రీ హరిహరాత్మజా అయ్యప్ప స్వామి దేవాలయం నందు నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ఉదయం 6 గంటలకు గణ పతి హోమం, 108 కళశాలతో అయ్యప్ప స్వామి వారికి జలాభిషేకం, పంచామృతాభిషేకం, అర్చన, పుష్పాభిషేకం నిర్వహించి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కోసం పూడి మహేష్ దంపతులకు శేష వస్త్రాలు అందచేయడమైనది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ ధర్మకర్తలు, దాతలు ధూప దీప నైవేద్య దాతలు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ పూజా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీ కూసంపూడి మహేష్, ఆలయ ట్రస్టు సభ్యులు బొంతు శ్రీనివాసరావు, ద్రోణంరాజు మల్లికార్జున శర్మ , మామిళ్ళపల్లి హరిబాబు, భీమిశెట్టి శ్రీనివాసరావు, రావి నాగేశ్వరరావు, దురిశేటి శ్రీనివాస్ , పోలిశెట్టి శ్రీ శివకుమార్, డోలక్ సుబ్బారావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ జన్మదిన వేడుకలు



**కల్లూరు, జనవరి 01, (ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ రథసారధి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ జన్మదిన వేడుకలు కల్లూరు కిసాన్ సెల్ అధ్యక్షుడు శీలం బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గోసు వెంకట కృష్ణ, కిసాన మండల ఉపాధ్యక్షుడు మత్తిని శ్రీనివాసరావు, షేక్ పెద్ద మస్తాన్, బాజీ, అయిలూరి శ్రీనివాస్‌రెడ్డి, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## సండ్రను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు



**కల్లూరు, జనవరి 01, (ప్రభాతవార్త**

మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను మండల పరిధిలోని ఎర్రబోయినపల్లి సండ్ర అభిమానులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సండ్ర వచ్చిన అభిమానులకు స్వీట్లు ఇచ్చి అభిమానాన్ని చాటుకున్నారు. అందరితో ఆప్యాయం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రఘు, కె. లేహాం, కోటి, వేణు, రవీంద్రరావు, కుమారి బాబు, శాంతయ్య, కోటేశ్వరరావు, పెద్ద కిట్టీ, అలీ, పుల్లారావు తదితరులు సండ్రను కలిసిన వారిలో ఉన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత డి ఎం రాజ్యలక్ష్మి



**సత్తుపల్లి జనవరి 1 (ప్రభాతవార్త**

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని సత్తుపల్లి డిపో మేనేజర్ యువరాజు లక్ష్మి తెలిపారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ రోడ్డు మీద ప్రయాణం చేయాలని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి డ్రైవర్లకు ప్రయాణికులకు సూచించారు. బుధవారం సత్తుపల్లి డిపో ఆవరణలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్క డ్రైవర్ డ్రైవింగ్ చేయు సమయంలో మొబైల్ వాడరాదని డి ఎం సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన చాలా ప్రమాదకరమని డ్రంక్ అండ్ డ్రైవ్ నిషేధమని అన్నారు. వాహనాన్ని ఓవర్ టేక్ చేయు సమయంలో డ్రైవర్లు జాగ్రత్తతో ఉండాలని అన్నారు. అతివేగం ప్రమాదకరమని వాహనాన్ని నడిపేటప్పుడు నిర్ణీత మార్గంలో రోడ్డు నియమాలు పాటిస్తూ నడపాలని డి ఎం రాజలక్ష్మి సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని డిపో మేనేజర్ ఈ సందర్భంగా కోరారు. డిపో నుండి ర్యాలీగా సత్తుపల్లి వేంసూరు రోడ్డు నందు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ , ఎం3 సుబ్బారావు, డిఎంఈ మునీర్ పాష, ఏడీసీలు బాలస్వామి,నాగరాజు,తిరుపతయ్య, కాంతారావు, విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర.ఆనందరావు ,డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకి ప్రభుత్వానికి మధ్య వారధి " వార్త" నూతన క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే



**సత్తుపల్లి జనవరి 1 (ప్రభాత వార్త**

ప్రజల కి ప్రభుత్వానికి మధ్య తెలుగు జాతీయ దినపత్రిక వార్త ప్రజా సమస్యలు వెలుగులోకి తీసుకురావడంలో తనదైన పాత్ర పోషిస్తుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు అన్నారు. వార్త పత్రిక ప్రారంభమై 27 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో నేటి సమాజంలో తనకంటూ ఓ ప్రత్యేక తనుచాటుకుందని వారన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం 2025 నూతన వార్త దినపత్రిక కేలండర్ను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజలా రాణి మండల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ సోమిశెట్టి శ్రీధర్ సత్తుపల్లి వార్త స్టాఫ్ రిపోర్టర్ చక్రపు త్రిమూర్తులు ఏం సూర్ రిపోర్టర్ ఎస్కే అమీదు పలువురు జర్నలిస్టుల హాజరైన వారిలో ఉన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలి



*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ కార్యక్రమాలు బుధవారం ప్రారంభమవ్వగా భద్రాచలం ఆర్టీసీ డిపో బస్టాండ్ ఆవరణలో డిపో మేనేజర్ తిరుపతి అధ్యక్షతన మాసోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంవీఐ వెంకటపుల్లయ్య, ట్రాఫిక్ ఎస్సై



మధుప్రసాద్‌లు హాజరై మాట్లాడారు. సురక్షితంగా వాహనాలను నడపాలని, వేగ పరిమితిలో నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, తప్పకుండా హెల్మెట్ ధరించాలని, లేన్‌లను మార్చేటప్పుడు లేదా మలుపులు చేసేటప్పుడు మీ టర్న్ సిగ్నల్‌లను ఉపయోగించాలని, మీ బ్రేక్‌లు, టైర్లు, లైట్లు, ఇతర ముఖ్యమైన భాగాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని తెలియజేశారు. వాహనదారులు ట్రాఫిక్ చట్టాలు, సంకేతాలు, సిగ్నల్‌లపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సీట్‌బెల్ట్ ధరించాలని, వెనుక సీటులో ఉన్న కూడా ఎల్లప్పుడు సీట్‌బెల్ట్ ధరించాలని, ముఖ్యంగా పిల్లలు, పాదచారులు, సీనియర్ సిటిజన్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వాగులు, వంతెనలు, కల్వర్టులు మొదలైన వాటిని దాటేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని వివరించారు. అనంతరం ఎంవీఐ వెంకటపుల్లయ్య, ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్‌ను డిపో మేనేజర్ తిరుపతి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో డిపో డ్రైవర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి మందిరంలో నూతన సంవత్సర ప్రత్యేక పూజలు

*భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా వారి మందిరంలో నూతన సంవత్సర ం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం బాబాకు పాలతో అభిషేకం అనంతరం పూలతో ప్రత్యేక అలంకరణ చేసి స్వర్ణ ఆ బ ం ణా ల తో అలంకరింపజేశారు. ఉంగరాల సాయిదీప్ పుట్టినరోజు పురస్కరించుకొని వారి తల్లిదండ్రులు జనవరి 1న అన్నదానం, పూల అలంకరణ ఏర్పాటు చేస్తున్నారు. మధ్యాహ్నం స్వామికి హారతి అనంతరం అన్నదానం చేయించిన దాతలను శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటోను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ, కోశాధికారి కుంచాల రమేష్ సభ్యులు గొర్ల వెంకటేశ్వరరావు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

### కొత్తలింగాల కోట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

*కామేపల్లి, జనవరి 1 ప్రభాతవార్త:*

కొత్తలింగాల కోట మైసమ్మ ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని భక్తులు, గ్రామస్తులు సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.దీంతో ఆలయంలో పండగ వాతావరణంతో పాటు ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా కోట మైసమ్మ తల్లిని వారు పూజించారు.

## రోడ్డు ప్రమాదంలో బైక్ మెకానిక్ మృతి



*కూసుమంచి, జనవరి 1 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలపరిధి చింతలతండా సమీపంలో ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఘటకు సంబంధించి వివరాలు ఎస్సై నాగరాజు తెలిపిన ప్రకార మండల పరిధిలోని పెరికసింగారం గ్రామానికి చెందిన షేక్ జాన్‌పాషా మండలకేంద్రంలో బైక్ మెకానిక్‌గా జీవనం సాగిస్తున్నాడు. అయితే తన షాపులో పనిచేస్తున్న రాము అనే వ్యక్తిని చేగొమ్మ గ్రామంలో అర్ధరాత్రి దించి వస్తుండగా బుధవారం రాత్రి ఒంటి గంట సమయంలో చింతలతండా సమీపంలో జాన్‌పాషా నడుపుతున్న ఏపీ 24 ఏఎన్ 8832 నంబర్ గల ద్విచక్రవాహనం అతివేగం వల్ల అదుపుతప్పి కిందపడిపోవడంతో జాన్‌పాషా అక్కడికక్కడే మరణించాడని తెలిపారు. జాన్‌పాషా సెల్‌కు భార్య షేక్ ఫరీదా ఫోన్ చేస్తుండగా గాలిచర్ల సురేష్ అనుఅతను ప్రమాదం జరిగిన తీరు తనభర్త ఫోన్ లిఫ్ట్ చేసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడని దీంతో జాన్‌పాషా భార్య ఫరీద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా 'నూతన' వేడుకలు



*కూసుమంచి, జనవరి 1 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలంలోని జీళ్లచెరువు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉపాధిహామీ కూలీల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెంద్ర అంజయ్య, కొండ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి రాజేష్, షోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, ఉపాధి కూలీలు ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐతగాని నాగేశ్వరరావు, అంబాల రామనాథం, గుండమాల పుల్లయ్య, వీరన్న, ఐతగాని బసవయ్య, కందుల పిచ్చయ్య, కొండ వెంకన్న, అనసూర్య, సునీత,ఉపేంద్రమ్మ పాల్గొన్నారు.

### తిరుపతమ్మతల్లి స్వాములకు నిత్యాన్నదానం

*కామేపల్లి, జనవరి 1 ప్రభాతవార్త :*

తాళ్ళగూడెం గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయం వద్ద తిరపతమ్మ తల్లి దీక్షా స్వాములు 41రోజుల దీక్ష కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.కొమ్ము రామారావు గురుస్వామి ప్రత్యేక పీఠాన్ని ఏర్పాటు చేసి భక్తిని చాటుకున్నారు.దీక్షా స్వాములకు నిత్యాన్నదానం ఏర్పాటు చేసి బుధవారం ప్రారంభించారు.తొలిరోజు పిప్పళ్ళ శ్రీను సీత దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.అనంతరం స్వాములకు 41రోజులు అన్నదానం నిర్వహిస్తున్నటున్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతమ్మ తల్లి దీక్షా స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన మాజీ సర్పంచ్ అరెం రవి

*కామేపల్లి, జనవరి 1 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్,మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్కను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కామేపల్లి మండలం కెప్టెన్ బంజర మాజీ సర్పంచ్ అరెం రవి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో మంత్రి నివాస గృహంలో మంత్రి సీతక్కను కలిసి పూలబొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.సీతక్క సారథ్యంలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమం,సామాజిక సేవా కార్యక్రమాలను రవి ఈ సందర్భంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## వెంకన్నను పరామర్శించిన సిపిఎం నేతలు



*నేలకొండపల్లి, జనవరి 1 ప్రభాతవార్త:*

ఇటీవల అనారోగ్యంతో అస్వస్థతకు గురై హస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నేలకొండపల్లి గ్రామ సిపిఎం నాయకుడు కొలికపొంగు వెంకన్నను బుధవారం సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు గుడవర్తి నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కొప్పుల వెంకటరామిరెడ్డి, సిపిఎం సీనియర్ నాయకుడు ఏటుకూరి రామారావు, స్దానిక పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ పరామర్శించారు. వెంకన్న ఆరోగ్య పరిస్దితిని వారు అడిగి తెలుసుకున్నారు. కొలికపొంగు వెంకన్న త్వరగా కోలుకుని సిపిఎం పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని వారు కోరారు.

## ఘనంగా వేణుగోపాలస్వామి దేవాలయంలో తిరుప్పావై

*నేలకొండపల్లి, జనవరి 1 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి లోని శ్రీసంతాన వేణుగోపాలస్వామి దేవాలయం నందు 17వ రోజైన బుధవారం తిరుప్పావై పారాయణంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మహిళా భక్తులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదేవాలయం అర్చకులు ముడుంబై రామానుజాచార్యులు, అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

### సమగ్ర విద్యాభివృద్ధికి పాటుపడాలి...

*కామేపల్లి. జనవరి 1 ప్రభాతవార్త:*

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని తద్వారా సమగ్ర విద్యాభివృద్ధికి పాటు పడాలని ఎంఈవో జి.వెంకట్ కోరారు.నూతన సంవత్సరం సందర్భంగా పీఆర్టీయు డైరీ, క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. కార్యదర్శి టి.వెంకన్న,గౌరవాధ్యక్షులు జైబా, మండల ఉపాధ్యక్షులు ఎం.మురళీధర్‌రెడ్డి, మండల అసోసియేట్ అధ్యక్షులు శశి కళాధర్, బాలాజీ, హరిప్రసాద్, ఎస్.వెంకన్న, సత్యనారాయణ, రామయ్య, మహిళా ఉపాధ్యక్షురాలు మాలిక తదితరులు పాల్గొన్నారు.

### పెద్దమ్మతల్లికి మొక్కులు చెల్లింపు

*కామేపల్లి, జనవరి 1 ప్రభాతవార్త:*

ఊట్కూరు పొడు భూముల దగ్గర నూతనంగా నిర్మించిన దేవాలయంలో పెద్దమ్మతల్లి కి బుధవారం బీసీ లెనిన్ నగర్ వాసులు పూజలు నిర్వహించారు.మొక్కులు కూడా చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో షేక్ గౌస్య, వ్యవసాయ కూలీలు, ముఠా మేస్త్రీలు పాల్గొన్నారు.

# భూ, భారతి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

**ఈ నామ్, జాగీర్ భూముల ప్రభుత్వ భూములుగా గుర్తించడాన్ని మానుకోవాలి**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

ధరణి స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా తెస్తున్న భూ భారతి ఆర్ ఓ ఆర్ 2024 చట్టం భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేదిగా ఉండాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. కొత్తగా తీస్తున్న ఈ చట్టంలో ఈనాం భూములు జాకీరు భూములను రద్దుచేసి ఆయా భూములను ప్రభుత్వ భూములుగా గుర్తించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు ఇది సరైంది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. బుధవారం ఖమ్మం మంచి కంటి భవన్లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. భూభారతి చట్టానికి సంబంధించి ఇప్పటికే ఉభయ సభల్లో ఆమోదం పొంది గవర్నర్ ఆమోదం కోసం వెళ్ళిన విషయం తెలిసిందే అన్నారు . రెవెన్యూ నూతన చట్టం పై రౌండ్ టేబుల్ సమావేశం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కొత్త చట్టంలో భూముల సమస్యలను పూర్తిగా పరిష్కారం చేయడం సాధ్యం కాకపోవచ్చునని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. భూ భారతి ఆర్వో ఆర్ 2024 లో 23 సెక్షన్ లాగా వివరించారు అని అందులో సెక్షన్ 3 జాగీరు రద్దు 1948 ,ఇనాం రద్దు 1955 ప్రకారం ఆ భూములను ప్రభుత్వ భూములుగా గుర్తించాలి అనే అలోచన విరుమించుకోవాలి అని, ఆ భూములను పేదలు సాగు చేస్తున్నారు, వారిని గుర్తించి అర్హులకు పట్టాలు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. సెక్షన్ 6 సాదాబైనామాలు 2014 జున్ 2 కంటే ముందు తెల్ల కాగితాలపై జరిగిన క్రయ విక్రయాలకు 2020 అక్టోబర్ 12 నుంచి, నవంబర్ 10 2020 వరకు నెల రోజులు వ్యవధిలో దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే భూములు రిజిస్ట్రీ చేయబడతాయి అని పేర్కొన్నారు, అలాకాకుండా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన డిసెంబర్ 7 తుది గడువు గా గుర్తించి ఐదు ఎకరాల లోపు సాగు భూములకు రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయించాలి, ఐదు ఎకరాల పైబడిన వారికి ఫీజు వసూలు చేసి సాదాబైనామా పరిష్కారం చేయాలి అన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసిన పాస్ పుస్తకాల చట్టం 1971 సెక్షన్ 26ను తిరిగి యధావిధిగా పొందపరాచలి వాస్తవ సాగు దారుకు సాగు హక్కు కల్పిస్తూ పాస్ పుస్తకం ఇవ్వాలి. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వంలో ఉన్న లైసెన్స్ డ్ రైతుల చట్టం 2011చట్టం ప్రకారం కౌలు రైతులను గుర్తించే విధంగా ప్రస్తుత చట్టంలో సెక్షన్ 10 లో సవరణ తీసుకురావాలి, రుణ గుర్తింపు కార్డు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు . దీనివల్ల కౌలు సాగుదారులకు పంట రుణం పంటల బీమా పరిహారం, ప్రభుత్వ పథకాలు మాత్రమే వర్తిస్తాయి, ఈ కార్డు పట్టేదారు కు వ్యతిరేకంగా సాక్షంగా ఉపయోగపడకూడదన్నారు. అసైన్డ్ భూములు క్రయ విక్రయాలను రెగ్యులరైజ్ చేయటానికి గత టీఆర్ఎస్ ప్రభుత్వం 2018 లో సవరణ చేసింది, ఆ చట్ట సవరణ ప్రకారం 31122017 నాటికి అసైన్డ్ భూములు కొనుగోలు చేసిన అర్హులైన పేదలకు పట్టాలు ఇవ్వాలని సూచించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమగ్ర భూ సర్వే చేపట్టాలి అని అన్నారు, పోడు సాగు దారులకు భూ భారతి ఆర్వో ఆర్ చట్టం ప్రకారం పాస్ పుస్తకం, భూ ఆధార్ కార్డు ఇవ్వాలి అని అన్నారు,గత డెబ్బై ఐదు సంవత్సరాల నుంచి రాష్ట్రం లో ఉద్యమాలు ద్వారా సాధించుకున్న భూ హక్కులను నూతన చట్టం, ప్రజా అవసరాలు పేరుతో కాలరాస్తే ప్రతిఘటన తప్పదన్నారు . ఈ రౌండ్ టేబుల్ సమావేశం లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాలీద్ నాగేశ్వరరావు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్, రైతు సంఘం సీనియర్ నాయకులు తాతా భాస్కరరావు , ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ, యం సుబ్బారావు,మేరగు సత్యనారాయణ,నందిపాట్టి మనోహార్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు బండి రమేష్ వాసిరెడ్డి ప్రసాద్, చింత నిప్పు చలపతిరావు,బోడేపూడి వీరభద్రం, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మేరుగు రమణ, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి జానకి,బివికె జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు, నవీన్ రెడ్డి,మల్లయ్య, మోహన్ రావు, ప్రవీణ్, బషీర్ తదితరులు పాల్గొన్నారు



# కేఎల్ఆర్ టెక్స్టైల్స్‌ను ప్రారంభించిన మంత్రి తుమ్మల

**సత్తుపల్లిలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న మంత్రి**


**సత్తుపల్లి జనవరి 1 ప్రభాతవార్త**

సత్తుపల్లి పట్టణంలో కొత్తూరు బ్రదర్స్ ఆధ్వర్యంలో 1950 సంవత్సరంలో వస్త్ర రంగాన్ని ప్రారంభించి దిగ్విజయంగా 75 సంవత్సరాలలోకి అడుగు పెడుతున్నతున్న సందర్భంగా పట్టణంలో కేఎల్ఆర్ సిల్క్ టెక్స్టైల్స్ పేరుతో ఏర్పాటుచేసిన నూతన షాపును రాష్ట్ర వ్యవసాయ చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ లా సమక్షంలో బుధవారం ప్రారంభించి నూతన షాపును ప్రజలకు అంకితం చేశారు. యంసూర్ రోడ్ లోనే నూతనంగా ఏర్పాటుచేసిన ప్రైవేట్ హాస్పటల్ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ దంపతుల ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ముందుగా పట్టణంలో కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలో మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట నాగమణి దయానందు దంపతులు మంత్రి తుమ్మల కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు రాష్ట్ర ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు మమతా మెడికల్ కాలేజీ జాయింట్ సెక్రెటరీ కొత్తూరు ప్రభాకర్ రావు మున్సిపల్ చైర్మన్ కోసం పూడి మహేష్ డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు కాంగ్రెస్ నాయకులు దొడ్డ శ్రీనివాసరావు ఇమ్మడి ప్రసాదు పింగళి శామ్యూల్ తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# అన్ని వర్గాల పేదోళ్లకు సేవలు అభినందనీయం

**- మణుగూరు గ్రేస్‌మిషన్ చర్చ్‌లో వృద్ధ మహిళలకు చీరెలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 1 ః




అన్ని వర్గాల పేదోళ్లకు సేవలు అందజేయడం అభినందనీయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం వాగుమల్లారం గ్రామంలోని గ్రేస్ చర్చ్‌లో గ్రేస్‌సర్వీస్‌సొసైటీ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధ మహిళలకు, వితంతువులకు దుప్పట్లు, బియ్యం, చీరెలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పినపాక ఎజెన్సీలోని మారుమూల గ్రామాల్లో గ్రేస్ సర్వీస్‌సొసైటీ ఆధ్వర్యంలో అనేక రకాల సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు అందజేయాలని, తనవంతు సహాయసహకారాలు సొసైటీకి అందజేస్తానన్నారు. వృద్ధ మహిళలకు, వితంతువులకు అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ సర్వీస్‌సొసైటీ వ్యవస్థాపకులు ఎం. జాకబ్, క్యాంప్ ఇన్‌చార్జి కె.పుల్లయ్య, జె.సామేల్, కె.హరీష్, కనితి కోటేశ్వరరావు, ఎం.సురేష్, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మణుగూరు మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, జీఎస్ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతనోత్సహం

**హ్యాపీ న్యూ ఇయర్ జోష్**

**-ప్రత్యేకంగా చర్చిల్లో ప్రార్థనలు**

**-ఆనందంలో యువత కేరింతలు**



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి01ః**

పినపాక నియోజకవర్గంలో బుధవారం ప్రజలు న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కొత్త ఆశలు సరికొత్త ఆశయాలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ హ్యాపీ న్యూ ఇయర్ జోష్‌తో ఒకరినొకరు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆనందోత్సాహాలతో కేక్‌లు కట్ చేసి పంచి పెట్టారు. యువత కేరింతలు కొడుతూ ఆనందంతో బాణా సంచాలు కాల్చి కొత్త ఏడాదికి ఆనందోత్సవాల మధ్య స్వాగతం పలికారు. అన్ని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి కొత్త సంవత్సరం సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. మణుగూరు సబ్ డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మణుగూరు డీఎస్పీ పర్యవేక్షణంలో ఏడూళ్లబయ్యారం, అశ్వాపురం, మణుగూరు పోలీస్ సర్కిల్స్ పరిధిలోని మణుగూరు, అశ్వాపురం, కరకగూడెం, ఏడూళ్లబయ్యారం పోలీస్‌స్టేషన్ల పోలీస్ అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామల్లో కట్టుదిట్టమైన భత్రతా చర్యలు తీసుకున్నారు. మండల కేంద్రాల్లోని ప్రధాన కూడళల్లో డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించారు.

**-పినపాక ఎమ్మెల్యే పాయం ప్రత్యేక పార్థనలు**



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం న్యూ ఇయర్ సందర్భంగా చర్చిల్లో ప్రత్యే పార్థనలు నిర్వహించారు. మణుగూరు మండల వాగు మల్లారం గ్రేస్ చర్చ్, మణుగూరు ఏరియా బొంబాబు కాలనీ బేతేలు రబ్బునీ చర్చి, మణుగూరు పట్టణంలోని చేపల మార్కెట్ ఏరియా క్రీస్తు దేవాలయంలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొనిక్రైస్తవ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ జగద్రక్షకుని ఆశీస్సులు ఉండాలని, ప్రజలందరికీ న్యూ ఇయర్ శుభా కాంక్షలు తెలిపారు.